ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.TELTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

తెలంగాణ
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

Simultaneously Published from
Hyderabad & Karimnagar

మంగళవారం 10.12.2024 | సంపుటి : 11 సంచిక : 147 | పేజీలు : 12 వెల: రూ. 4/-



# మాది వ్యక్తిస్వామ్యం కాదు..

# ప్రజాస్వామ్యం





## మన సంస్కృతికి ప్రతిరూపం తెలంగాణ తల్లి

డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోతుంది • ఇదేరోజు స్వరాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ జరిగింది

అసెంబ్లీ సమావేశాలు 16కు వాయిదా 2లో

తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు

రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్లు అవహేళనకు గురైంది

2లో

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం.
- ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు
- ప్రజల మనోభావాల మేరకే 'జయజయహే తెలంగాణ'కు రాష్ట్రగీతం హోదా
- సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తిగా..

## తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- ఈ విషయంలో విపక్షాలు రాజకీయాలు మానాలి
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి 2లో

తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక ఆమోదం

ప్రభుత్వం ఉత్తర్వులు వార్త 2లో

# అసెంబ్లీకి వస్తే అడ్డుకుంటారా!

రాహుల్ అదానీని వ్యతిరేకిస్తే రేవంత్ దోస్తీ చేస్తాడా..?

ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహోన్నతుడు కేసీఆర్

- అసెంబ్లీలో ముఖ్యమంత్రి అక్రమాలను ఎండగడతాం : కేటీఆర్
- రేవంత్, అదానీ చిత్రాలు కలిగిన టీషర్టులతో అసెంబ్లీకి భారాస నాయకులు
- అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



హైదరాబాద్(జనంసాక్షి):దొంగలతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు. ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెదలువంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు మిగతా 2లో..

# చెన్నమనేని రమేష్‌బాబు జర్మనీ పౌరుడే..



పౌరసత్వం కేసులో ఆయన పిటిషన్ రద్దు చేసిన హైకోర్టు

- రూ.30 లక్షల భారీ జరిమానా..
- పౌరసత్వం తీర్పు నన్ను నిరాశపరిచింది
- భారాస మాజీ ఎమ్మెల్యే ప్రకటన

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, వేములవాడ, డిసెంబర్ 9 (జనంసాక్షి):
వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుకు బిగ్ షాక్ ఇచ్చింది. పౌరసత్వం కేసులో రమేష్ చేసిన పిటిషన్ ను హైకోర్టు రద్దు చేసింది. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడిగా తీర్పు ఇచ్చింది. ఆ దేశ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని హైకోర్టు వెల్లడించింది. కోర్టును తప్పుదోవ పట్టించినందుకు గాను జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకు గాను చెన్నమనేని రమేష్ పిటిషన్ను డిస్మిస్ చేస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. దాంతో పాటు చెన్నమనేనికి రూ.30 లక్షల భారీ జరిమానా విధించింది. అందులో నుంచి ఆది శ్రీనివాస్‌కు రూ. 25 లక్షలు, లీగల్ సర్వీస్ అథారిటీకి రూ.5 లక్షలు నెలరోజుల్లో చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా వేములవాడ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని పౌరసత్వం కేసు సోమవారం జరిగిన విచారణ కొనసాగింది. విచారణలో మిగతా 2లో..

### న్యాయం గెలిచింది.. నా పోరాటం ఫలించింది

కోర్టును తప్పుదోవ పట్టించినందుకు రమేష్‌పై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతాం

ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ 2లో

# వాయిదాల పర్వం

పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన • మణిపూర్ హింసపై చర్చకు రాహుల్ పట్టు

పార్లమెంట్ ఎదుట విపక్ష ఎంపీల ఆందోళన • అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ మిగతా 2లో..

### శీతాకాల సమావేశాల్లోనే 'జమిలి'బిల్లు! 2లో





# ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా


నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం



న్యూఢిల్లీ(జనంసాక్షి):రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. మిగతా 2లో..

# గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయలేం

### తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్(జనంసాక్షి):
టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్2 పరీక్షలను వాయిదా వేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినందున వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. డిసెంబర్ 16న రైల్వే పరీక్ష ఉందని, ఒకే రోజు గ్రూప్-2, రైల్వే పరీక్షలు ఉన్నందున పరీక్షను వేరే తేదీకి మార్చాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే, గ్రూప్-2 వాయిదా వేయడం వల్ల లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పటికే అభ్యర్థులంతా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసు కున్నట్లు తెలిపారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసేందుకు నిరాకరిస్తూ పిటిషన్లు కొట్టివేసింది.

# గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

### 15, 16 తేదీల్లో పరీక్షలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం మిగతా 2లో..

### కెనడా, మెక్సికోలు అమెరికాలో

# విలీనమైతే మంచిది

పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై ట్రంప్ చురకలు



వాషింగ్టన్(జనంసాక్షి):అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. మిగతా 2లో..

# అసద్‌కు ఆశ్రయం కల్పించాం

### ప్రకటించిన రష్యా



మాస్కో(జనంసాక్షి):సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించినట్లు రష్యా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నిర్ణయానికి అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగతంగా ఆమోదం తెలిపినట్లు క్రెమ్లిన్ పేర్కొంది. తిరుగుబాటుదళాల ఆక్రమణతో సిరియాను వీడిన అసద్.. రష్యాకు పలాయనమయ్యాడన్న వార్తల నేపథ్యంలో పుతిన్ ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది. అసద్ ప్రస్తుతం ఏ ప్రదేశంలో ఉన్నాడనే విషయాన్ని రష్యా అధ్యక్ష భవనం మిగతా 2లో..

భాజపా రాజ్యసభ అభ్యర్థిగా

## ఆర్.కృష్ణయ్య

ఏపీ నుంచి నామినేట్ చేసిన పార్టీ అధిష్టానం 2లో

దేశంలో కలకలం రేపుతున్న

## బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీలో ఏకంగా 44 పాఠశాలలకు, మహారాష్ట్రలోకి ఓ హోటల్‌కు ఆగంతకుల ఫోన్లు 2లో

## ఏకాభిప్రాయంతోనే

'ఇండియా' లీడర్‌ను ఎన్నుకుంటాం

తేజస్వీయాదవ్ ప్రకటన 2లో

ప్రేమించలేదని పెట్రోల్ పోసి

## తగులబెట్టాడు

యువతిపై ఘాతుకానికి పాల్పడిన యువకుడు

బాలిక మృతి.. నందికొట్కూరులో దారుణ ఘటన 2లో

## దేశంలో కలకలం రేపుతున్న బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలో వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ఉదయం దేశ రాజధాని ఢిల్లీలోని ఏకంగా 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహారాష్ట్రలోని ఓ హెూటల్‌కు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గణేష్‌పేట్ కాలనీ ప్రాంతంలో గల హెూటల్ ద్వారకామాయికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు ఈ మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన హెూటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. అందులోని సిబ్బందిని బయటకు పంపించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ లభించలేదని నాగ్‌పూర్ పోలీస్ డీసీపీ రాహుల్ మక్నికర్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. కాగా, సోమవారం ఉదయం ఢిల్లీలోని 44 పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. ఆర్కే పురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమ్ విహార్‌లోని జీడీ గోయెంకా స్కూల్ సహా మొత్తం 44 పాఠశాలలకు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఆయా పాఠశాలల ఆవరణలో బాంబులు అమర్చినట్లు ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30 వేల డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదని పోలీసులు తెలిపారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ బెదిరింపులు వచ్చినట్లు గుర్తించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వర్తించారు.

### కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనమైతే మంచిది

ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి. ఈసందర్భంగా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారుల గురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టుకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక పరిస్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిస్తానని వ్యాఖ్యానించారు. డ్రీమర్ ఇమిగ్రెంట్స్' విషయంలో ఓ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. ఇక, తాను అధికారంలోకి వచ్చిన తొలి రోజే క్యాపిటల్ భవనంపై దాడి కేసును ఎదుర్కొంటున్న 900 మందికి క్షమాభిక్ష పెడతానని ట్రంప్ సూచన ప్రాయంగా వెల్లడించారు. అంతకుముందు 2020లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత.. 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందని సమాధానమిచ్చారు.

### భాజపా రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్(జనంసాక్షి):**బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

### శీతాకాల సమావేశాల్లోనే 'జమిలి'బిల్లు!

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**జమిలి ఎన్నికలపై మరో ముందడుగు పడనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో లేదంటే వచ్చే సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. ఆ తర్వాత దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేసే సూచనలు కనిపిస్తున్నాయి.జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జేపీసీ సంప్రదింపులు జరపడంతోపాటు అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించనున్నట్లు సమాచారం.పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సమర్పించిన నివేదికకు కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఒక దేశం-ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికవృద్ధికి దారితీస్తుందని కోవింద్ కమిటీ పేర్కొంది. అయితే, దీనికోసం పలు రాజ్యాంగ సవరణలను కమిటీ సిఫార్సు చేసింది. జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై రాజకీయ పార్టీలు, పౌర సమాజం నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు 30కిపైగా పార్టీలు దీన్ని సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకించాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది.

### ఏకాభ్రిపాయంతోనే 'ఇండియా' లీడర్‌ను ఎన్నుకుంటాం

**పాట్నా(జనంసాక్షి):**ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు.


# మాది వ్యక్తిస్వామ్యంకాదు.. ప్రజాస్వామ్యం

**హైదరాబాద్(జనంసాక్షి):**
తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఈ రోజు (డిసెంబర్ 9) చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్లు అవహేళనకు గురైందని చెప్పారు. రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరం 'టీజీ' అని రాసుకున్నామని, వాహనాలు, కార్యాలయాల మీద కూడా అదే రాసుకున్నామని చెప్పారు. కానీ, గత ప్రభుత్వం మాత్రం 'టీజీ' అక్షరాలు కాదని, టీఎస్ అని పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం. ఉద్యమ రోజుల్లో ఎక్కడ విన్నా.. 'జయ జయహే తెలంగాణ' వినిపించేది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ గీతానికి గౌరవం దక్కలేదు. అందుకే మేం 'జయజయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించాం. పదేళ్లపాటు తెలంగాణ తల్లి వివక్షకు గురైంది. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు. తమ పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతలూగించారు. వారిని గుర్తించాల్సిన అవసరం ఉంది. అందుకే అమరవీరుల స్తూపం రూపశిల్పి ఎక్కా యాదగిరిని సన్మానిస్తున్నాం. ఆయనకు 300 గజాల స్థలం, రూ. కోటి నగదు బహూకరిస్తున్నాం" అని సీఎం తెలిపారు.

**తొలి ప్రకటన వచ్చింది ఈ రోజే: భట్టి విక్రమార్క**

డిసెంబర్ 9వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన డిసెంబర్ 9నే వచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నామని, కానీ, ఆ ఆకాంక్షలు మాత్రం గత పదేళ్లు నెరవేరలేదని చెప్పారు. "ప్రజలు తొమ్మిదిన్నరేళ్ల నిర్బంధాల మధ్య గడిపారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టి అతలాకుతలం చేశారు. భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ కింద రూ.21వేల కోట్లు ఇచ్చాం. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాన్ని ఇచ్చారు. భారీ అప్పుల్లో ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పదేళ్లపాటు విద్యార్థుల డైట్ ఛార్జీలను గత ప్రభుత్వం పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డైట్ ఛార్జీలను ఒకేసారి 40శాతం పెంచాం. గురుకులాలకు కూడా గత ప్రభుత్వం సరైన భవనాలు నిర్మించలేదు" అని భట్టి అన్నారు.

### సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తిగా.. తెలంగాణ తల్లి



**హైదరాబాద్(జనంసాక్షి):**డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూసలు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహానికి అధికారిక ఆమోదం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఆమోదిస్తూ ప్రభుత్వం తెలుగులో ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏటా డిసెంబరు 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని జరపాలని నిర్ణయించింది. తెలంగాణ తల్లి జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక కాబట్టి.. చిత్ర రూపాన్ని వక్రీకరించడం, వేరే విధంగా చూపడాన్ని నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. తెలంగాణ తల్లి చిత్రాన్ని బహిరంగంగా లేదా సామాజిక మాధ్యమాల్లో మాటలు, చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం, కించపరచడాన్ని నేరంగా పరిగణించనున్నట్లు జీవోలో పేర్కొంది. డిసెంబరు 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని రాష్ట్ర, జిల్లా, మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార కార్యక్రమంగా జరుపుకోవాలని ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర బహుజనుల పోరాట పటిమ, సాంస్కృతిక, సంప్రదాయ, వ్యవసాయ పద్ధతులను, శ్రమించే జీవనశైలిని, భావితరాలకు స్ఫూర్తిని కలిగించే చిహ్నంగా తెలంగాణ తల్లి ఉండాలని ప్రభుత్వం భావించినట్లు జీవోలో పేర్కొంది.

### అసెంబ్లీ సమావేశాలు 16 వరకు వాయిదా

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### తెలంగాణ తల్లిపై రాజకీయం తగదు

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని వెల్లడి**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ఏర్పాటు కోసం ఎందరో కొట్లాడారని, ప్రాణత్యాగాలు చేశారని, ఒక్క కుటుంబమే అంతా చేసిందని చెపుకోవడం దుర్మార్గమని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అసలు చర్చించలేదన్నారు. ఏ పార్టీని కూడా విశ్వాసంలోకి తీసుకోలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై శాసనసభలో ఆయన మాట్లాడారు.

### చెన్నమనేని రమేష్‌బాబు జర్మనీ పౌరుడే

భాగంగా హైకోర్టులో పౌరసత్వం పైన వెలువడిన తీర్పు నన్ను తీవ్రంగా నిరాశపరిచిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రమేష్ చెన్నమనేని ఓ ప్రకటనలో తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు హేతుబద్ధంగా లేదన్న అభిప్రాయం ఆయన వ్యక్తపరిచారు. ప్రధానంగా 2019 లోనే తెలంగాణ హైకోర్టు పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 10.3ను అమలు చేయాలని కేంద్ర హోంశాఖను ఆదేశించినదన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు రావచ్చు, కానీ వాటన్నిటినీ స్వయంగా, మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో తట్టుకొని ముందుకు పోవడం, ఆ ప్రస్థానంలో నీతి నిజాయితీగా పనిచేసి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యే ఎన్నికలలో పూర్తి ప్రజామోదం పొందడం నాకు లభించిన అరుదైన గొప్ప భాగ్యమన్నారు.

### న్యాయం గెలిచింది.. నా పోరాటం ఫలించింది

వేములవాడ, డిసెంబర్ 9 (జనం సాక్షి)నా పోరాటం ఫలించింది న్యాయం గెలిచింది ఆని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును జర్మనీ దేశస్థుడిగా హైకోర్టు తీర్పు ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చేస్తున్న న్యాయపోరాటానికి నేడు ముగింపు వచ్చిందని పేర్కొన్నారు..ఇన్నేళ్లుగా చేసిన న్యాయ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలో అనేక సార్లు తీర్పు వచ్చిన న్యాయస్థానాలను మోసం చేస్తూ వచ్చారని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన పౌరసత్వం రద్దు చేశారని త్రిమేన్ కమిటీ కూడా అతను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పౌరసత్వం పొందాడని, 3 సార్లు కేంద్ర హోంశాఖ భారత దేశ పౌరుషత్వాన్ని రద్దు చేసిన కేవలం తన ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడానికి నేను భారతీయుండని చెప్పారని ఆరోపించారు. అతను కేవలం ఎమ్మెల్యే పదవిని హోదాకు చిహ్నంగా వాడుకున్నాడు తప్ప ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని కాదు అని అన్నారు. వేములవాడ వెనుకబాటు తనానికి రమేష్ బాబు కారణమని అన్నారు.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో భారతదేశ న్యాయస్థానాన్ని కేంద్ర హోం శాఖను ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మా ప్రాంత ప్రజలను మోసం చేశారని అన్నారు. అతను త్రీ మెన్ కమిటీ వేయమంటే వేసి దాని ద్వారా సుదీర్ఘ విచారణ జరిపి ఎస్కే టానీడాన్ అనే రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన త్రీ మెన్ కమిటీ వేస్తే త్రీ మెన్ కమిటీ కూడా సుదీర్ఘ విచారణ అనంతరం ఇతను తప్పుడు ధృవీకరణ పత్రలతో పౌరసత్వం పొందారని మీరు విచారణ జరపచ్చని తీర్పునిచ్చింది అని గుర్తు చేశారు. కేంద్ర హోంశాఖ ఆగస్టు 31 2016న రమేష్ చెన్నమనేని భారతీయ పౌరుడు కాదని తీర్పునిస్తూ పౌరసత్వాన్ని రద్దు చేసిందని అన్నారు.మళ్లీ అతను రివిజన్ పిడిషన్ తీసుకుంటే అదే సంవత్సరం డిసెంబర్ లో పౌరసత్వాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు.మళ్లీ హైకోర్టు లో నాకు స్టే కావాలి పిర్యాదు చేయగా ,హైకోర్టు స్టే ఇస్తూ మళ్లీ విచారణ జరపాలని చెప్పారని అన్నారు..రమేష్ బాబు 10.3 అనే సెక్షన్ ను అడ్డుపెట్టుకొని నేను ఇక్కడ ఉంటే తప్పేంటి అని ఒక వింత వాదనతో కేంద్ర హోం శాఖ సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత మళ్లీ 2017లో రమేష్ పౌరసత్వాన్ని రద్దు చేస్తూ 13 పేజీల తీర్పు ఇచ్చిందని అన్నారు.

# వాయిదాల పర్వం

(అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించకపోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

### అసెంబ్లీకి వస్తే అడ్డుకుంటారా..?

అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, డిసెంబర్9 (ఆర్ఎన్ఎ): దీక్షా విజయ్ దివస్ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి బయల్దేరారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

### ప్రేమించలేదని పెట్రోల్ పోసి తగులబెట్టాడు

**నంద్యాల (జనంసాక్షి):**నంద్యాల జిల్లా నందికొట్కూరులో దారుణం చోటుచేసుకుంది. మరో ప్రేమోన్మాది చర్యకుఎ యువతి బలయ్యింది. ప్రేమించలేదనే కారణంతో బాలికపై యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాలిక మృతిచెందింది. యువకుడికి మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తి మండలం సామర్లకోటకు చెందిన బాలికను కలుగొట్లకు చెందిన యువకుడు రాఘవేంద్ర (21) కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు ఆమెను నందికొట్కూరులోని అమ్మమ్మ ఇంటికి పంపారు. ఆరు నెలల క్రితం యువకుడు అక్కడికి వచ్చాడు. దీంతో ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చేరవేశారు. బాలిక స్నేహితులు ఎవరు వచ్చినా ఇంటికి రానివ్వొద్దని వారు సూచించారు. అయితే ఆదివారం అర్ధరాత్రి దాటాక ఆ రాఘవేంద్ర మళ్లీ వచ్చాడు. చదువుకునే గదిలో బాలిక నిద్రిస్తుండగా డోర్ కొట్టాడు. డోర్ తెరవడంతో లోపలికి వెళ్లి గడియపెట్టాడు. ఆ తర్వాత కాసేపటికి బాలికపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు పెడుతూ అక్కడికక్కడే మృతిచెందింది. యువకుడికీ మంటలు అంటుకోవడంతో గాయాలయ్యాయి. అతడు గడియ తీసి పారిపోతుండగా కుటుంబసభ్యులు, స్థానికులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గాయాలతో ఉండటంతో రాఘవేంద్రను 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### అసద్‌కు ఆశ్రయం కల్పించాం

వెల్లడించలేదు. అయితే, పుతిన్ అసద్‌ల మధ్య మాత్రం ఎటువంటి భేటీ జరగలేదని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. ఆయన ఆచూకీ గురించి చెప్పడానికి ఏమీ లేదన్న ఆయన.. దేశాధినేత అనుమతి లేకుండా ఇటువంటి విషయాలు వెల్లడించలేమన్నారు. ఇది అధ్యక్షుడి నిర్ణయమేనని చెప్పారు.తిరుగుబాటుదారుల చేతుల్లోకి సిరియా వెళ్లిపోయిన నేపథ్యంలో అసద్, ఆయన కుటుంబం రష్యా వెళ్లిపోయిందనే వార్తలు వచ్చాయి. వీటిని రష్యా దౌత్యవేత్త మిఖైల్ ఉల్‌యనోవ్ ఇప్పటికే ధ్రువీకరించారు. సవాళ్ల సమయంలో మిత్ర దేశాలకు క్రెమ్లిన్ అండగా నిలుస్తుందనడానికి ఇదో నిదర్శనమన్నారు.

### తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

**PUBLIC NOTICE**

The general public do here by cautioning that my client Smt. GOSHKUNDA BHAGYALAXMI, W/o. Late Goshkunda Ramu, Aged about 44 Years, Occ. Household, R/o. H. No. 2-19-58/D, Teachers Colony. Uppal, Medchal-Malkajgiri District. Is the owner of the property bearing open Plot no. 37, admeasuring 120 Sq. Yarda, in Sy. no. 93/ఆ/1, 82/ఈ 82/అ/1, situated at Lingareddy pet Village, Manohara bad Mandal, Medak District. The said property was acquired through her husband Goshkunda Ramu, who died on 28-09-2024 the said Goshkunda Ramu Acquired the same through a register sale deed bearing no. 521/2023 dated 09-02-2023, registrar at SRO Toopran. My client state that the said register sale deed bearing document no. 521/2023 dated 09-02- 2023 registrar at SRO Toopran was Misplaced my client put her best efforts to trace the same but could not able find it as such the general public do here by cautioning that do not enter any transaction with the above said document, if at all any one finds the original document shall hand over the same to under signed, if at all anyone enter any sort of transaction my client is not responsible and no claims and objections, shall be entertained in any manner.

**Sd/- Dudimatla Kishtaiah Advocate H.No.49-416/5/C, Padmanagar Phase-II, Chintal, Hyd-500054 Cell: 9848208021.**

# సీపీఆర్ఎంఎస్ సభ్యత్వానికి మరోసారి అవకాశం!

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)




రాయపూర్‌లో 4వ సిపి ఆర్ఎంఎస్ - ఎన్ఈ కోల్ ఇండియా బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిఎంఎస్ తరుపున పి మాధవ నాయక్, సీపీఆర్ఎంఎస్ -ఎన్ ఈ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు బోర్డ్ ఆఫ్ ట్రస్ట్‌లో తీసుకోబడినవి. మాడిఫైడ్ స్కీం లో ఇంతవరకు సభ్యులు కాని వాళ్లకు తేది 31.3.2025 వరకు స్కీమ్ లో రూపాయలు 60 వేలు కట్టి చేరుటకు చివరగా మరోసారి అవకాశం కల్పించబడింది. పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఈ స్కీం లో సభ్యులు కాని వారు మరియు సగం డబ్బులు చెల్లించి ఐదు లక్షల స్కీములో ఉన్నవాళ్లు మిగతా డబ్బులు కట్టి 8 లక్షల స్కీం లో సభ్యత్వం తీసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. సీపీ ఆర్ ఎం ఎస్ -ఎన్ఈ స్కీం దీర్ఘకాలికంగా స్థిరంగా కొనసాగించుటకు ఆర్థికపరమైనటువంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తదుపరి జరిగే మీటింగ్లో తగిన నిర్ణయం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయం జరిగింది. ఏం ప్యానల్ లేని (ఎంపిక చేసిన హాస్పిటల్స్) చోట వైద్యము చేయించుకున్నచో అట్టివారికి టారిఫ్ ప్రకారము రియంబర్స్మెంట్ చేయుటకు నిర్ణయం జరిగింది. సభ్యుల డేటా ఆన్లైన్ చేసి, స్మార్ట్ కార్డు సభ్యులందరికీ జారీ చేయుటకు వెంటనే తగిన చర్యలు తీసుకొనుటకు నిర్ణయం జరిగినది. సిపిఆర్ ఎం ఎస్ ఎన్ ఈ సభ్యులు వైద్య సౌకర్యం తీసుకున్న తర్వాత తగిన బిల్లులను యాజమాన్యానికి అందించిన తర్వాత 45 రోజులు లోగా ఆ ఖర్చులను చెల్లించాలని తగిన సూచనలు ఇస్తూ మరొకసారి సర్కులర్ జారీ చేయనున్నారు. ఈ సమావేశం సీపీఆర్ ఎం ఎస్ - ఎన్ఈ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ చైర్మన్, డైరెక్టర్(పి అండ్ ఐఆర్) కోల్ ఇండియా, వినయ్ రంజన్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖేష్ అగర్వాల్, డైరెక్టర్ ఫైనాన్స్, కేశవరావు డైరెక్టర్ పర్సనల్ కోల్ ఇండియా, హెచ్ఎం మిశ్రా డైరెక్టర్ పర్సనల్ సిసిఎల్ , మరియు గౌతమ్ బెనర్జీ జనరల్ మేనేజర్ పర్సనల్ కోల్ ఇండియా, బిఎంఎస్ యూనియన్ ప్రతినిధిగా పి మాధవ నాయక్, ముగ్గురు ఇతర కార్మిక సంఘల నాయకులు పాల్గొన్నారు.

# దొరికింది ఒక్కరే.. దొరకాల్సింది ఎందరో..

- ట్రెజరీ కార్యాలయంలో పెరిగిపోతున్న అవినీతి
- బిల్లు పాస్ కావాలంటే పర్సంటేజీ ఇవ్వాల్సిందే
- నెలకు లక్షల్లో అక్రమార్జన
- కంటతడి పెడుతున్న ఉద్యోగులు



దొరకాల్సింది ఎందరో..

ఖమ్మం ప్రతినిధి, (జనం సాక్షి) : నూతన కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ట్రెజరీ విభాగంలో అవినీతి రోజురోజుకు పెచ్చరిల్లుతోంది. బిల్లు ఏదైనా, ఆ విభాగంలో కొందరి ఉద్యోగుల చెయ్యి తడపాల్సిందే. లేనిపక్షంలో ఆ బిల్లుకు నెలల తరబడి మోక్షం ఉండదు. ఇదేమని ప్రశ్నించాలంటే ఆ ఉద్యోగికి రావలసిన బెనిఫిట్స్ ఏమి దీర్ఘకాలం పాటు రాకుండా చేయగల నేర్పరులు తిష్ట వేసిన కార్యాలయం ఇది. జిల్లాలో ఒక పెన్షనర్ కు నాలుగు లక్షల రూపాయలు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. వాటికోసం ఆ పెన్షనర్ ట్రెజరీ కార్యాలయానికి వెళితే సీనియర్ అసిస్టెంట్ నగేష్ లంచం డిమాండ్ చేశాడు. ఆ పెన్షనర్ ఏమి చేయాలో దిక్కు తోచక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అధికారులు రంగంలోకి దిగి చాకచక్యంగా లంచగొండి సీనియర్ అసిస్టెంట్ నగేష్ ను పట్టుకున్నారు.

ట్రెజరీ విభాగంలో కొంచెం డిమాండ్ చేసిన నగేష్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నప్పటికీ అతని వెనుక ఉన్న మిగిలిన అధికారులు సంగతి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగి కార్యాలయానికి తనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం, ఇతర ఉద్యోగులు బిల్లుల కోసం ట్రెజరీకి వస్తే అక్కడ పనిచేసే కొంతమంది ఉద్యోగుల పంట పండినట్లే. బిల్లును బట్టి ఒకటి నుండి రెండు శాతం వరకు డిమాండ్ చేస్తున్నారంటే వారి అవినీతి ఎంతలా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇలా వసూలు చేసిన మొత్తాన్ని ఆ ఒక్క ఉద్యోగే తీసుకోరని, తిలా పాపం తలపెడుకడు అన్న చందంగా కార్యాలయంలో మిగిలిన కొంతమంది ఉద్యోగులు వాటాలు వేసుకుని పంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతినెల కోట్లాది రూపాయలవిల్ బిల్లులు ఇక్కడి నుండి ప్రభుత్వ మంజూరి కోసం వెళు తుంటాయి. దీంతో పని జరగాలంటే లక్షల రూపాయలను అవినీతి అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. ఇక్కడ పనిచేసే కొంతమంది అవినీతి ఉద్యోగుల ఆదాయం ఎంత ఉందంటే, వారు ప్రతినెల ప్రభుత్వం నుండి తీసుకునే జీతం కంటే రెండు రెట్లు అధికంగా ఉండటం విశేషం. బిల్లుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ట్రెజరీ విభాగం గడప తొక్కలంటే భయపడాల్సిన పరిస్థితిని ఈ అక్రమార్కులు తీసుకొచ్చారు. ఇక్కడ జరిగే అవినీతి తంతును ఎవరికి చెప్పుకోవాలో తెలియక సామాన్య ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారు. సీనియర్ అసిస్టెంట్ నగేష్ పట్టుబడినప్పటికీ అవినీతికి కారకులైన మరి కొంతమంది అధికారులు సేఫ్ గానే ఉన్నారు. నగేష్ ను లోతుగా విచారిస్తే, అక్రమార్కులు బయటపడే అవకాశం ఉంది.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న సీఎం రేవంత్

**సీఎం ప్రసంగంలో తెలంగాణ వీరుల ప్రస్తావడం లేకపోవడం బాధాకరం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**హైదరాబాద్, డిసెం బర్ 9 (జనంసాక్షి) :** ప్రతిపక్షాలను బంధించి, వారి గొంతు నొక్కి అసెంబ్లీలో ఏకపక్షంగా చరిత్రలో డిసెంబర్ తొమ్మిదో తారీఖు నిలిచిపోతుందని బీఆర్ ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంలో కేసీఆర్ వీరోచిత పోరాట ప్రస్తావనే లేకపోవడం, సంకుచిత మనస్తత్వానికి అద్దం పడుతున్నది. మీరు ఈరోజు ఆంధ్ర పాలకుల స్క్రిప్ట్‌ను తప్పుల్లేకుండా చదివిండని ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

సూటిగా చెప్పండి.. నవంబర్ 29న కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధం కాకపోతే డిసెంబర్ 9న నాటి కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుండెనా? మీ ప్రసంగంలో ఈ రోజైనా చివర్లో 'జై తెలంగాణ' అనే ధైర్యం, దమ్ము లేని మీరు సోమవారం సాయంత్రం మళ్లీ అందరినీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి అంటున్నరు! ఏ ముఖం పెట్టుకోని రావాలె తెలంగాణ ప్రజలు? మీకు అదానీ-అమ్దానీలే ముఖ్యం. తెలంగాణ సంస్కృతి ముఖ్యం కాదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు.

# తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

- రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు
- ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, డిసెంబర్9 (ఆర్ఎన్ఎ): తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

# ఆశా కార్యకర్తల ఆందోళనలో పోలీసుల అత్యుత్సాహం

**హైదరాబాద్, డిసెంబర్9 (జనంసాక్షి) :** కోఠి డీఎం ఈ కార్యాలయం వద్ద పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకున్నారు. ఎగిరెగిరి ఓ ఆశా వర్కర్‌ను మహిళా పోలీసులు కొట్టారు. బాధిత ఆశా వర్కర్ ఆ దెబ్బలకు తాళలేక తల్లడిల్లిపోయింది. ఆమెను పోలీసులు అసభ్యకర పదజాలంతో దూషించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18000 ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కోఠి డీఎంఈ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు యత్నించారు. దీంతో ఆశా వర్కర్లకు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసు జులుం నశించాలంటూ పెద్ద ఎత్తున ఆశావర్కర్లు నినాదాలు చేశారు. ఇక ఆశావర్కర్లకు మద్దతు నిలిచిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు.



# ముత్యాలమ్మ విగ్రహ పున: ప్రతిష్ఠాపనకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** ఈ నెల 11న ఉదయం 8.33 గంటలకు సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి మంత్రి సురేఖను అసెంబ్లీలోని మంత్రి ఛాంబర్ లో కలిసి ఆహ్వానపత్రికను అందించారు. నిర్ణీత సమయంలోనే ముత్యాలమ్మ దేవాలయ నవీకరణతో పాటు గర్భాలయంలో ముత్యాలమ్మ వారి విగ్రహ పునఃప్రతిష్టకు చర్యలు చేపట్టినందుకుగాను మంత్రి సురేఖ అధికారులను అభినందించారు. ముత్యాలమ్మ పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని పండుగలా జరపాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఆశయాల మేరకు భక్తుల విశ్వాసాలు, మనోభావాలకు అనుగుణంగా దేవాలయాలను తీర్చిదిద్దాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.

# ఖమ్మం జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు బీఆర్ఎస్ ఎంపీల వినతి



**ఖమ్మం, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నా పోరాటం ఫలించింది... న్యాయం గెలిచింది...

- ఈ సుదీర్ఘ న్యాయ పోరాటంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రకృతి డిసెంబర్ 9 (జనంసాక్షి) :** నా పోరాట ఫలితం ఫలించింది, న్యాయం గెలిచిందని,ఈ సుదీర్ఘ న్యాయ పోరాటంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టును తప్పుదోవ పట్టించినందుకు చెన్నమనేని రమేష్ పై చర్యలు తీసుకోవలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతమన్నారు.వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చిందని, పౌరసత్వం కేసులో రమేష్ చేసిన పిటిషన్ ను హైకోర్టు రద్దు చేసిందన్నారు. చెన్నమనేని రమేష్ జర్మనీ పౌరుడిగా తీర్పు ఇచ్చిందని, ఆ దేశ పౌరుడిగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిచారని హైకోర్టు వెల్లడించిందన్నారు. కోర్టును తప్పుదోవ పట్టించినందుకు గాను జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. చెన్నమనేని రమేష్ పిటిషన్ను డిస్మిస్ చేస్తూ కోర్టు తీర్పు వెల్లడించిందన్నారు. చెన్నమనేనికి రూ 30 లక్షల భారీ జరిమానా విధించిందని, అందులో నుంచి ఆది శ్రీనివాస్ కు రూ 25 లక్షలు, లీగల్ సర్వీస్ అథారిటీకి రూ.5 లక్షలు నెలరోజుల్లో చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. గత 15 సంవత్సరాలుగా చేస్తున్న న్యాయపోరాటానికి నేడు ముగింపు వచ్చిందన్నారు ఇన్నేళ్లుగా చేసిన న్యాయ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలో అనేక సార్లు తీర్పు వచ్చిన న్యాయ స్థానాలను మోసం చేస్తూ వచ్చారని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆయన పౌరసత్వం రద్దు చేశారని త్రిమేన్ కమిటీ కూడ అతను తప్పుడు ధృవీకరణ పత్రాలతో పౌరసత్వం పొందాడని, 3 సార్లు కేంద్ర హోంశాఖ భారత దేశ పౌరుషత్వాన్ని రద్దు చేసిన కేవలం తన ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడానికి నేను భారతీయుండని చెప్పారని ఆరోపించారు. అతను కేవలం ఎమ్మెల్యే పదవిని హోదాకు చిహ్నంగా వాడుకున్నాడని,ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని కాదన్నారు. వేములవాడ వెనుకబాటు తనానికి రమేష్ బాబు కారణమన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో భారతదేశ న్యాయస్థానాన్ని కేంద్ర హోం శాఖను ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మా ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు.అతను త్రీ మెన్ కమిటీ వేయమంటే వేసి దాని ద్వారా సుదీర్ఘ విచారణ జరిపి ఎస్కే టా%శీ%డాన్ అనే రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన త్రీ మెన్ కమిటీ వేస్తే త్రీ మెన్ కమిటీ కూడ సుదీర్ఘ విచారణ అనంతరం ఇతను తప్పుడు ధృవీకరణ పత్రలతో పౌరసత్వం పొందారని మీరు విచారణ జరపచ్చని తీర్పునిచ్చిందన్నారు. కేంద్ర హోంశాఖ ఆగస్టు 31 2016న రమేష్ చెన్నమనేని భారతీయ పౌరుడు కాదని తీర్పునిస్తూ పౌరసత్వాన్ని రద్దు చేసిందన్నారు.మళ్ళీ అతను రివిజన్ పిడిషన్ తీసుకుంటే అదే సంవత్సరం డిసెంబర్ లో పౌరసత్వాన్ని రద్దు చేశారని గుర్తు చేశారు.మళ్ళీ హైకోర్టు లో నాకు స్టే కావాలని పిర్యాదు చేయగా ,హైకోర్టు స్టే ఇస్తూ మళ్ళీ విచారణ జరపాలని చెప్పారన్నారు.రమేష్ బాబు 10.3 అనే సెక్షన్ ను అడ్డుపెట్టుకొని నేను ఇక్కడ ఉంటే తప్పేంటి అని ఒక వింత వాదనతో కేంద్ర హోం శాఖ సుదీర్ఘ వాదనలు విన్న తర్వాత మళ్లీ 2017లో రమేష్ చిన్నమనేని పౌరసత్వాన్ని రద్దు చేస్తూ 13 పేజీల తీర్పు ఇచ్చిందన్నారు. కానీ తీర్పును అగౌరవపరుస్తూ నేను ఇప్పటికే తెలంగాణ హైకోర్టును తప్పు దోవ పట్టించే విధంగా నేను ఇప్పటికే జర్మనీ పౌరసత్వం వదులుకున్న ఇప్పుడు మీరు భారతదేశ పౌరసత్వం తీసివేస్తే ఎక్కడ ఎలా బతకాలని ఒకే ఒక కారణాన్ని చూపుతూ స్టే కావాలని అడగగా కోర్టు ఆరోజు స్టే ఇచ్చిందన్నారు. మళ్లీ కేంద్ర హోమ్ శాఖ విచారణలో రమేష్ చెన్నమనేని జర్మనీ పాస్పోర్ట్ పై ట్రావెల్ చేస్తున్నాడని 2020 వ సంవత్సరంలో ఒక్క సీల్డ్ కవర్లో తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రమేష్ చెన్నమనేని 45 సార్లు నేను భారతీయుడు అని చెప్తూనే జర్మనీ పాస్పోర్ట్ పై ప్రయాణం చేశారన్నారు.2009 లో నేను భారతీయుడు అని చెప్పి గెలిచి కానీ అప్పటికే అతను ఓసిఐ కార్డు కలిగి ఉన్నాడని ఎవరైతే ఓసిఐ కార్డు కలిగి ఉంటారో వారు కనీసం ఓటు వేయడానికి కూడా అనర్హులని తెలిపారు..అతను 18 సెప్టెంబర్ 2009 నా భారతదేశ పౌరసత్వం పొంది 2019 లో ఓసిఐ కార్డు పొడగించమని జర్మనీ అధికారులకు దరఖాస్తు పెట్టిన సమయంలో అతను ఒక రిటైర్డ్ ప్రొఫెసర్ అని చెబుతూ భారతదేశంలోనేమో ఎమ్మెల్యేలను చెబుతూ ప్రస్తుతం ఏ దేశమంటే జర్మనీ అని పూర్వపు దేశం భారతదేశం అని పత్రాలను సమర్పించరన్నారు.అతను సమర్పించిన పత్రాలలో జర్మనీ పాస్పోర్ట్ నెంబర్ తో పత్రాలు సమర్పించరన్నారు. పౌరసత్వం పొందే సమయంలో దొంగ పౌరసత్వం పొంది దాన్ని కాపాడుకోవడానికి కోర్టులను కూడా తప్పుదోవ పట్టించాడన్నారు. నాలుగుసార్లు నాపై ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి నన్ను అనేకసార్లు అవహేళనకు అవమానాలకు, ఇబ్బందులకు గురిచేశారని ఇప్పుడు కోర్టు ఇచ్చిన తీర్పుతో ఏం సమాధానం చెప్తావని ప్రశ్నించారు. ఆయన అనుచరులు మచ్చలేని కుటుంబమని మచ్చలేని నాయకుడని ప్రగల్భాలు పలికి ఇప్పుడు ఏం చేస్తారన్నారు. నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు చెంపపెట్టు లాంటిదన్నారు. నాకు సహకరించిన ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ఆనాటి మంత్రులు జీవన్ రెడ్డి, రత్నాకర్ రావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లకు ధన్యవాదాలు తెలిపారు. 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో నాకు అండగా నిలిచిన శ్రేయోభిలాషులకు ప్రాంత ప్రజలకు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా పోరాటంలో హైకోర్టు తీర్పులూ, వాదనలను ప్రజలకు తెలియజేసేలా చేసిన ప్రింట్,ఎలక్ట్రిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 డిసెంబర్ 2024

# హక్కులతో మానవ మనుగడ సాధ్యమేనా?

**ఎక్కడ చూసినా సమాజంలోని మనిషిని మనిషిగా చూడకపోవడం, గౌరవించకపోవడం జరుగుతా ఉంది. మానవ హక్కులు అనేవి ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించబడినవి. ప్రపంచంలో పౌర,రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఓడంబడికలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం డిసెంబర్ 10 వ తేదీన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం.**

1948వ సంవత్సరంలో మానవ హక్కుల సార్వత్రిక తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రోజుకు గుర్తుగా "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం" అన్ని దేశాలను సంస్థలను ఆహ్వానించి జనరల్ అసెంబ్లీ 423 ఐ తీర్మానం ఆమోదించబడింది. అప్పటి నుండి అన్ని దేశాలు డిసెంబర్ 10వ తేదీన మానవ హక్కుల దినోత్సవం పాటించడం ఆనవాయితిగా మారింది. 1993లో మానవ హక్కుల అభివృద్ధి పరిరక్షణ కోసం ఒక హై కమిషనర్ ను ఐక్యరాజ్య సమితి నియమించింది.మానవ హక్కులు అనేవి మన స్వేచ్ఛ స్వాతంత్రాలకు సంబంధించినవి అని, మానవహ క్కులు అనేవి సార్వత్రిక సమసమాజ శైలికి చెందినవని,అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే కాబట్టి మానవ హక్కుల ఉద్యమం 1970లో




దశకం లో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజ వాదులతో ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమైంది. మనదేశంలో మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993లో ఆమోదించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని పీవీ నరసింహారావు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ.కానీ రాజ్యాంగబద్ధత లేదు. ఆ తర్వాత మానవ హక్కుల చట్టాన్ని 2006 సంవత్సరంలో సవరించి కొన్ని మార్పులు చేశారు.దీని కార్యాలయం




ఢిల్లీలో ఉంది.మానవుడు తన మనుగడను సజావుగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడతాయి.

మనల్ని కాపాడిన మానవ హక్కుల పరిరక్షణ మనమే కాలరాస్తున్న హరించి వేస్తున్నాం. విశ్వ మానవ హక్కుల లక్ష్యం ప్రతి ఒక్కరూ ఏ విధమైన వివక్షకు గురవకుండా, ప్రశాంతంగా జీవించాలని చెబుతుంది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు ఉన్నాయా అన్న సందేహం రాక తప్పదు. ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించిన సుమారు 30 ప్రాథమిక హక్కులు ఉన్నప్పటికీ, మనల్ని మనం కాపాడుకో లేకపోవడం బాధాకరం. మానవ హక్కుల గురించి మాట్లాడుకోవడమే తప్ప, ఉల్లంఘన జరిగే తీరు మాత్రం మారడం లేదు. నిరంతరం ఏదో ఒక వార్త తో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. మానవ హక్కులు స్వేచ్ఛ స్వాతంత్రాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే.అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం గా ప్రతి పౌరుడికి అవగాహన కల్పించడానికి ఆమోదించిన దినాన్ని వేడుకగా జరుపుకుంటారు. ప్రతి ఏటా డిసెంబర్ 10న ఏదో ఒక అంశాన్ని ప్రాతిపదికగా తీసుకొని మానవ హక్కుల దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుంది. గత సంవత్సరం డిసెంబర్ 10న సమానత్వం, అసమానతల్ని తగ్గించడం- మానవ హక్కులను అభివృద్ధి చేయడం అనే అంశాన్ని తీసుకున్నారు.ఈ సంవత్సరానికిగాను మానవ హక్కుల దినోత్సవానికి గౌరవం,స్వేచ్ఛ, అందరికి న్యాయం అనే అంశాలను క్రోడీకరించి మానవ హక్కుల దినోత్సవం ప్రకటన,75 వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనగా (కామేమో రెటింగ్ ద 17 అనివర్సరీ ఆఫ్ ద యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్) అనే అంశం తో ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల దినోత్సవాన్ని జరుగబోతుంది. ప్రతి మనిషి మనిషిగా జీవించ డానికి కొన్ని హక్కులు ఉండాలి. ఇందులో జాతి,భాష, కుల,మతాలకు అతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన దీని ఉద్దేశం.

జనంసాక్షి

మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలు గనుక గమనిస్తే జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ,ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలి. చిత్రహింసల నుంచి బయటపడడం, వెట్టి చాకిరి, బానిసత్వం, దురాచారాల నుంచి రక్షణ పొందడం, నిర్బంధం లేని జీవన విధానం అలవర్చుకోవడం, స్వేచ్ఛగా స్వదేశంలో విదేశాలలో పర్యటించే హక్కు కలిగి ఉండడం, సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు, బలవంతపు పనుల నుండి విముక్తి లభించడం, విద్యాహక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ ఉండడం, భావ ప్రకటన,స్వాతంత్రపు హక్కు కలిగి ఉండడం, ఏ మతాన్ని అయినా స్వీకరించే హక్కు, ఇలాంటి వాటిని ఎవరైనా ఉల్లంఘించి, ఎదుటివారిని కష్టనష్టాలకు గురిచేసినప్పుడు బాధితులు ప్రత్యేక కోర్టులు, మానవ హక్కుల కమిషన్లను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగంలోని నిబంధనలు మానవ హక్కుల పరిరక్షణకు తోడ్పడతాయి. ప్రతిఒక్కరూ మరొకరికి గౌరవం ఇచ్చుకుంటూ, స్వతంత్రంగా స్వేచ్ఛ కోరుతూ, సమాజంలో ఎటువంటి ఆటుపోటులు ఎదుర్కోకుండా ఉన్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించిన వారమవుతాం.



మోటె చిరంజీవి,
సెల్ : 9949194327

## ఆమెను అడుగడుగునా తొక్కేశారు..!!



పుట్టెడు దు:ఖంలో గర్జించి తర్వాత అనాదిగా మహిళను తొక్కేసారు. అలాగే ఉండమన్నారు. చెప్పిందే వినుమని హూంకరించారు. చర్చించ వద్దన్నారు. గట్టిగా మాట్లాడితే నీకు తెలియద న్నారు. ఇంకేదైనా చేయబోతో ఆడ పెత్తనం బోడి పెత్తనం అన్నారు. ఔను.. ఆమెను అడుగడుగునా తొక్కేశారు. నోరు మూసుకున్న రోజున పతితో తగలబెట్టి సతీసహగమనమన్నారు. ఇది మా ఆచారమ న్నారు. వాళ్లే వివాహం చేసి భర్త చనిపోతే బోడగుండు గీసి సున్నం పెట్టి తెల్లచీర కట్టారు. పుట్టెడు దుఖంలో ఉన్న ఆమెను అపశకునం అన్నారు. అదంతా ఆడవాళ్లకేనట..! ఏమైతేనేం.. వాడు మగాడట. మగాడు ఏం చేసినా చెల్లుతుందట. ఆడవాళ్లకే ఆ రూల్స్ అన్నీ..! సరిగ్గా మొన్నే భర్త చనిపోయి ఉబికి వస్తున్న కన్నీళ్లతో వెక్కివెక్కి ఏడుస్తున్న ఓ మహిళను బంధువో, రాబంధువో తెలియదుగానీ నిలబడి మరీ ఆమెకు గంధపు రాసి పసుపు కుంకుమ చెరిపే పనిలో నిమగ్నమయ్యాడు. సన్నగా.. ఓ మహిళ అంటున్నది. మరీ అంత రాద్ధాంతం చేయొద్దు! మరి ఆ సన్నని గొంతు చర్చవద్దంటున్నది.

చుట్టుముట్టిన తోడెళ్ల గుంపు నుంచి ఆ చిరుత గర్జించింది. ఆ పసుపు కుంకుమ బొట్టు తన నుంచి రాలేదని, తన పుట్టినప్పటి నుంచి పసుపుకుంకుమ రాసుకుంటున్నానని గర్జించి, గర్జించి అడిగింది. పైకి ఒకరిద్దరు మెల్లిగా శభాష్ అన్నా.. అనేకమంది మనసులో గొప్ప ప్రశ్న అనుకున్నారు. వట్టి మూఢనమ్మకాలను ఎవరో ఒకరు ప్రశ్నించకుండా.. పోరాడకుండా ముందుకు వెళ్లదు. ఆ రాబంధువు మాత్రం ఇక దీనిపై చర్చ వద్దంటూ మళ్లీ నోరునొక్కే పనిలో ఉన్నాడు..!!

జనంసాక్షి

- అనామకుడు

## అవును సోనియమ్మనే పూనుకున్నది



అవును నిజమే ఆనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పూనుకున్నది, కాబట్టే తెలంగాణ వచ్చింది. అమె ఎన్ని అడ్డంకులు వచ్చినా అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించినా,తెలంగాణ ఇస్తే అధికారం కోల్పోతామని చెప్పినా, తెలంగాణ, యువతి,యువకుల త్యాగాలు, బలిదానాలు, ముఖ్యంగా 45 రోజుల బొగ్గు గని కార్మికుల, ఆర్టీసీ కార్మికుల సకల జనుల సమ్మె, కాంగ్రెస్ లో ఉన్నా, అప్పటి ఎంపీ ల పోరాటం, టిఆర్ఎస్,సహా ఇతర రాజకీయ పార్టీ లు, ప్రజా సంఘాలు కలిసి రావడం వల్ల, మాజీ సీఎం కేసీఆర్ దీక్ష, పలువురు మంత్రుల రాజీనామాలు, సింగరేణి లో జేఏసీ పోరాటం, రాష్ట్రం లో ఎమ్మెల్సీ కోదండరాం జేఏసీ కి నాయకత్వం, ఆయన నాయకత్వం లో పోరాటాలు, యూనివర్సిటీల విద్యార్థుల పోరాటం, ఇవన్నీ కలిసి వచ్చాయి.

జనంసాక్షి

**తెలంగాణ సాధనలో ఎందరో..**



తెలంగాణ సిద్దించింది. అప్పట్లో బీజేపీ నాయకురాలు,పార్లమెంట్ సభ్యురాలుగా సుష్మా స్వరాజ్ పోరాటం, నిజాయితీగా అమె పార్లమెంట్లో, బయట ఉద్యమించిన తీరు ను, అలాగే ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్లమెంట్ లో సోనియా గాంధీ బిల్లు పెట్టించడం,దానిని అప్పటి స్పీకర్ మీరా కుమార్ ఆమోదించడం, అందుకు అమె పడ్డ ఇబ్బందులు ఎలా మర్చిపోగలం! సోమవారం అసెంబ్లీ లో సిపిఐ నేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అమె తెలంగాణ ఇవ్వడం వల్ల ఇబ్బందులు ఎదురు అవుతాయని తెలిసి కూడ తెలంగాణ ఇచ్చిన తీరు ను వివరించారు.కెసిఆర్ ఒక్కరే తెలంగాణ తీసుకుని రాలేదని చెప్పారు. నిజమే కేసీఆర్ దీక్ష ఉద్యమానికి ఒక ఊపు ఇచ్చింది!తెలంగాణ ఇస్తామని కేంద్రం తో ప్రకటన చేసే పరిస్థితి వచ్చింది. కాని ఆతర్వాత పరిణామం లో అందరూ కలిసి రావడం, పోరాడడం, సకల జనుల సమ్మె, లాంటి పోరాటాలు, ఢిల్లీ దాకా తెలంగాణ గొంతు వినిపించడం, అన్ని పార్టీ ల మద్దతు పొందడం, వల్ల సోనియా గాంధీ డిసైడ్ అయిపోయి తెలంగాణ ఇచ్చే నిర్ణయానికి వచ్చారు. ఇందులో సిడబ్ల్యూసి లాంటి సమావేశాన్ని మాజీ కేంద్ర మంత్రి కాక గడ్డం వెంకటస్వామి బహిష్కరించడం లాంటివి కూడా తెలంగాణ ఇవ్వడానికి కాంగ్రెస్ మీద సోనియా గాంధీ మీద ఒత్తిడికి కారణంగా పేర్కొన వచ్చు! తెలంగాణ ఉద్యమం లో మాజీ సీఎం కెసిఆర్ పాత్రను ఎవరూ కాదనలేరు! అయితే అతను ఒక్కడే తెలంగాణ సాధనకు కారణం గా భావించడమే తప్పు! సోమవారం తెలంగాణ అసెంబ్లీ లో సభ్యులు సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడానికి కారణం గా పేర్కొంటూ సోమవారం అసెంబ్లీ లో ధన్యవాదాలు తెలుపడం సంతోషకరం!వాస్తవానికి తెలంగాణ తీర్మానం పార్లమెంట్ లో పాస్ అయిన సందర్భంగా మాజీ సీఎం కెసిఆర్ మొత్తం కుటుంబసమేతంగా ఢిల్లీ లో సోనియమ్మ ఇంటికి వెళ్లి కలిసి కృతజ్ఞతలు తెలిపిన విషయం మర్చిపోయారు. అధికారంలో ఉన్నపుడు పలుమార్లు సోనియా గాంధీని విమర్శించారు.తనకు సీఎం పదవి ఇస్తామంటే అప్పుడే టిఆర్ఎస్ను కాంగ్రెస్ లో విలీనం చేయడానికి కేసీఆర్ సిద్ధం అయిన విషయం విధితమే. గ్రౌండ్ రియాలిటీ తెలియని అప్పటి కొద్ది మంది కాంగ్రెస్ నేతల ఓవర్ కాన్ఫిడెన్స్ కెసిఆర్ను దూరంపెట్టే పరిస్థితి వచ్చింది. అలా కేసీఆర్ పార్టీ ఒంటరి పోరు ఆయనను గెలిపించి, ఆయనలో రెండోసారి గెలుపు మరింత అహంను, ఓవర్ కాన్ఫిడెన్స్ ను పెంచింది. అదే నెత్తిమీద ఎక్కించుకున్న వారు నేలకేసి కొట్టే పరిస్థితి వచ్చింది. అది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కూడ గుర్తు పెట్టుకోవాలి.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

## ప్రజాస్వామ్య ప్రభుత్వం.. బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ఆధునిక పార్లమెంటరీ సంస్థల పెరుగుదల మన స్వాతంత్ర్య పోరాటంతో ముడిపడి ఉంది. మన నాయకులు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినప్పటికీ, మన ప్రజల ఆందోళనలు , ఆకాంక్షలు చట్టసభలలో లేవనెత్తడానికి వీలుగా శాసన సంస్కరణలను కూడా వారు డిమాండ్ చేశారు. ఇండియన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ 1854-1920, కౌన్సిల్ ఆఫ్ స్టేట్ 1921-1946, సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ 1921-1947, రాజ్యాంగ సభ-డ్రాఫ్ట్ మేకింగ్ 1946-1950, రాజ్యాంగ సభ-శాసనసభ-19497 యొక్క చారిత్రక చర్చలు 1950-1952 వినియోగదారులకు మరింత లోతుగా అందిస్తుందిమన పార్లమెంటరీ సంస్థల పరిణామం మరియు వృద్ధిపై అవగాహన. సేకరణ(లు) ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన సాగేలా చూడడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలోని ప్రాథమిక సూత్రాలలో ఒకటి. కార్యనిర్వాహక వర్గంపై పార్లమెంటరీ నియంత్రణ మరింత ప్రాముఖ్యతను సంతరించు కుంది. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం సాధ్యమైనంత ఉత్తమంగా అందజేస్తుందని, పనితీరును నిర్ధారించడం దీని లక్ష్యం. రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్పై ధన్యవాద తీర్మానంపై చర్చ ద్వారా పరిపాలన సమీక్ష కోసం రెండు ముఖ్యమైన సందర్భాలు అందించబడ్డాయి. వీటితో పాటు, పార్లమెంటరీ కమిటీలు ప్రభుత్వ కార్యకలాపాలపై నిశిత, నిరంతర తనిఖీని నిర్వహిస్తాయి.




2.పరిపాలన, సుపరిపాలనకు నిర్వచనాలు ఇచ్చుకోవడమే కాదు ప్రజా జీవితాన్ని ప్రభావితం చేయగలిగిన స్థాయిలో ప్రజల ఆకాంక్షలు ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగబద్ధమైన హక్కులను ప్రజలు పొందడానికి వీలైన పరిస్థితులను కల్పించగలిగిన చొరవ నేర్పు బాధ్యత తీసుకున్న పాలకవర్గాల జాడ ఇటీవలి కాలంలో కనుమరుగైనది అనడంలో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 2047 వరకు తమ విజన్ వికసిత భారతదేశం అని గొప్పగా చెప్పుకుంటూ ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి గత సంవత్సరం ప్రమాణస్వీకారం చేసిన 7..12..23 న మాకు పోటి ఏ రాష్ట్రముతో కాదు ప్రపంచం తోనే అని తేల్చి చెప్పిన అంశాలను కూడా ప్రజలు ప్రజాస్వామ్య వాదులు నిరంతరం పరిశీలించాలి చర్చించాలి. ప్రభుత్వాలు తమ ధోరణిలో పాలన కొనసాగిస్తే ప్రతిపక్షాలు ఎంతసేపు ఎదురుదాడి చేయడానికి మాత్రమే పాల్పడుతూ తమ పరిపాలన అయితే ఒక తీరు ప్రతిపక్షాలది అయితే మరొక తీరు అనే ధోరణి కనపరుస్తున్నటువంటి రాజకీయ పార్టీల కుట్రలను బాధ్యతా రాహిత్యాన్ని కూడా వీలైన ప్రతిచోట ప్రతి వేదికలోనూ ఎండ కట్టాల్సినటువంటి అవసరం చాలా ఉన్నది. అందుకే 100 రోజుల పాలన అని ఏడాది పాలన అని కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ అనేక ప్రభుత్వాలుసాధించిన అంశాల పైన విజయోత్సవాలను జరుపుకోవడం ఇటీవల కాలంలో ఆనవాయితీగా మారిన నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ పక్షాన విజయోత్సవాలు జరుగుతున్న వేళ సాధించినవి, సాధించనివి, అసాధ్యమైనవి, తప్పదారి లో నడిచినవి, ప్రతిపక్షాలను ఖాతరు చేయనివి, ప్రభుత్వాన్ని కూడా ఖాతరు చేయని ప్రతిపక్షాల ధోరణిని విస్తృతంగా చర్చించుకోవడం మూదావహం. ఇటీవలి కాలంలో పాలన కేంద్రంలోనూ అన్ని రాష్ట్రాలలోనూ సాంప్రదాయ పద్ధతిలో కొనసాగుతున్నది. ప్రత్యక్షంగా ప్రజలకు ఏమి ఇచ్చినాము అనే విషయము మౌలిక అభివృద్ధి అంశాల కంటే ప్రాధాన్యత సంతరించుకున్న వేళ ఉచితాలు , ప్రలోభాలు, వాగ్దానాలు ప్రధాన పాత్ర పోషిస్తున్న విషయం మనందరికీ తెలిసిందే. 2023 నవంబర్లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల సందర్భంగా బిజెపి కాంగ్రెస్ టీఆర్ఎస్ ఒకరిని మించి మరొకరు హామీల వర్షం కురిపించిన విషయం అందరికీ తెలుసు ఆ హామీల లక్ష్యం ఎన్నికల్లో గెలవాలని అధికారం చలాయించాలని ఉంటే ఇతర పార్టీలకంటే మెరుగైన పాలన అందించాలనే అంశం కూడా లేకపోలేదు . ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ గత 10ఏళ్లుగా పాలించిన బీఆర్ఎస్ కంటే ఓ మోస్తారు ఎక్కువ స్థాయిలో వాగ్దానాలు కుమ్మరించిన విషయాన్ని కూడా అంగీకరించాలి. ప్రతిపక్ష పార్టీలు 500 రూపాయలకే సిలిండర్ ఇస్తామన్నారు కదా ఏ రకంగా సాధ్యమవుతుంది ?హామీలను ఎప్పుడూ అమలు చేస్తారు? ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తున్న సందర్భంలో ఆలోచించ వలసిన ఒక అంశం టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే సిలిండర్ను 400కే ఇస్తామని కూడా మాట ఇచ్చిన విషయం మనందరికీ గుర్తుండి ఉండాలి. ఎదుటి పార్టీలను విమర్శించడం కాదు తాము కూడా ఇచ్చిన హామీలను ఏ రకంగా అమలు చేస్తాం అధికారానికి వస్తే అని సోయి ఉండాలి కాని ఇలాంటి చిల్లర విమర్శలు కాదు. బాధ్యతాయుతంగా ప్రజల సమగ్ర అభివృద్ధికి సంబంధించినటువంటి అంశాల పైన నిర్మాణాత్మక సూచనలు చేయడం ద్వారా బాధ్యతాయుతంగా విమర్శిస్తే తప్పులేదు కానీ ముఖ్యంగా ప్రతిపక్ష విఆర్ఎస్ బిజెపి పార్టీలు వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు కదా 6 గ్యారంటీల సంగతేమిటి ? నిధులు ఎక్కడ తె స్తారు? మీ వెంట పడతాము అమలు చేసేదాకా ఊరుకోము అనే మాటలతోనే సంవత్సర పరిపాలన గడిచిపోయింది . అంటే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని విమర్శించడంద్వారా ప్రజల గుర్తింపు పొందాలనుకున్నాయి కానీ ఆ పార్టీల కపట నీతి, కుట్రలు , ఒంటెద్దు పోకడ, అవగాహన రాహిత్యాన్ని మరింత లోతుగా పోతే అర్థం చేసుకోవచ్చు. రేక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు, చేతివృత్తుల వాళ్ళు, చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, పేదవాళ్లు కార్మికులు, దినసరి కూలీలు, వలస జీవుల గురించి ప్రతిపక్షాలు ఎక్కడ కూడా ఒక్క మాట మాట్లాడిన దాఖలా లేదంటే ఆ పార్టీలకు ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని చెప్పవచ్చు . కేవలం రైతులకు సంబంధించిన రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి డిమాండ్ల మీదనే ప్రతిపక్షాలు ఒత్తిడి చేస్తుంటే ప్రజల్లో భాగమైనటువంటి 50 శాతానికి పైగా ఉన్నటువంటి సామాన్య పేద వర్గాల గురించి ప్రతిపక్షాలు పాత్ర పోషించలేదు వారి పట్ల డిమాండ్ చేయలేదని అర్థమవుతున్నది. భూమిలేని వర్గాలకు భూమి పంపిణీ చేయడంతో పాటు ఉపాధి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచి ఆదాయ మార్గాలను గణనీయంగా పెంచడం ద్వారా మానవ అభివృద్ధిని సాధించాల్సిన అవసరం గురించి ఏ ఒక్కనాడు కూడా ప్రతిపక్షాలు చట్టసభల లోపల బయట కూడా నిలదీసిన దాఖలా లేకపోవడం సిగ్గుచేటు.

**3. ఇక ప్రభుత్వాల తీరు :** టిఆర్ఎస్ ప్రభుత్వంలాగే పెన్షన్లు వేతనాలు రుణమాఫీ రైతు భరోసా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజాదనాన్ని కొన్ని వర్గాలకు పంపిణీ చేయడమే పరిపాలన అనుకుంటే కుదరదు. ఇది పరిపాలనలో భాగం కావచ్చు కానీ రాజ్యాంగబద్ధంగా ప్రజా సంపదను అనుభవించడానికి అవకాశం కలిగినటువంటి కోట్లాదిమంది ప్రజలు తమకు ప్రభుత్వం పరంగా ఎలాంటి సహకారం లేకపోవడంతో స్వయం ఉపాధి పథకాలతో పాటు కూలినాలి చేసుకొని వలస పోతూ కార్మికులుగా కూలీలుగా కౌలు రైతులుగా తమ రెక్కల కష్టాన్ని నమ్ముకొని వీధి వ్యాపారులుగా చిరు వ్యాపారులుగా బతుకుతున్న వారిపట్ల భూమిలేని నిరుపేదల పట్ల ప్రభుత్వం ఇంతవరకు తన విధానాన్ని ప్రకటించకపోవడం విస్మయం కలిగించే అంశం. రుణమాఫీ కి సంబంధించి చారిత్రాత్మకంగా గత ప్రభుత్వ కంటే పెద్ద మొత్తంలో రైతులకు ఏక మొత్తంలో సహకరించిన తీరు చరిత్రా త్మకమే కానీ తిరిగి రైతులు మళ్లీ అదే మాదిరిగా అప్పుల్లో కూరుకు పోకుండా ఉండే విధంగా కట్టడి చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలపైన ఉన్నది. నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటిని నిర్మించడం ఉద్యోగ నియామకాలు డిఎస్సి కి సంబంధించినటువంటి చర్యలు గత ప్రభుత్వంతో పోల్చుకున్నప్పుడు భిన్నమైనవి ప్రజలకు ఎంతో ఉపయోగపడేవి అనడంలో అతిశయోక్తి లేదు. కానీ వ్యవస్థలో సమూలమైన మార్పులు చేయాల్సినటువంటి తరుణంలో ఉమ్మడి రాష్ట్రంలోనూ గత 10ఏళ్లలో చేయనటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వము చారిత్రాత్మకంగా నిలిచిపోవాలని ప్రజలు ఆశిస్తున్న తరుణంలో ప్రజా సంపదను ప్రజలందరికీ సమానంగా పంపిణీ చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, మిగులు భూములను ప్రభుత్వ భూములను భూమిలేని వాళ్ళందరికీ పంపిణీ చేయడం , భూ కబ్జాలు అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని కొలగొట్టిన వారిని బోనులో నిలబెట్టి ఆ సంపదను ప్రజలందరికీ పంచడం, చ ట్ట సభల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించినటువంటి నామినేటెడ్ పోస్టులతో పాటు అన్నింటిలో కూడా సామాజిక న్యాయాన్ని పాటించడం, ముఖ్యంగా 56% ఉన్నటువంటి బీసీ వర్గాలకు చట్టసభల్లో దామాషాలో అధికారాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడం ద్వారా తన నిబద్ధతను చాటుకోవాల్సిన అవసరం కూడా చాలా ఉన్నది. .ఆదాయ పన్ను సంపద పన్ను ఎగవేతదారులతోపాటు అక్రమాస్తులకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం కూడా ప్రస్తుత ప్రభుత్వం ముందున్న బాధ్యత. ఫోన్ టాపింగ్ కాలేశ్వరం ప్రాజెక్టుతో సహా ఇతర నిర్మాణాలలో జరిగినటువంటి అవినీతి విచారణ జరుగుతున్నప్పటికీ నేరస్తులకు తగిన శిక్షలు తొందరగా విధించడం జరిమానాలు విధించి ప్రభుత్వ ఖాతాకు జమ చేయడంతో పాటు గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో అప్పనంగా కట్టబెట్టిన కోట్లాది రూపాయలను చెట్లు పుట్టలు గుట్టలకు చెల్లించిన దానిపైన విచారణ జరిపించి తిరిగి వసూలు చేసి ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి . ఉమ్మడి రాష్ట్రంలో విద్యా రంగానికి 17 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణ వచ్చే నాటికి 11% గా ఉన్నటువంటి విద్యా బడ్జెట్ గత 10ఏళ్లుగా టిఆర్ఎస్ హయాములో ఉన్న 6 శాతం తోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సరి పెట్టుకోవడం వాంఛనీయం కాదు. కనీసం 10 శాతానికి పైగా విద్యారంగానికి నిధులు కేటాయించడంతో పాటు ప్రైవేటు పాఠశాల వ్యవస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, ప్రైవేటు వైద్యశాలలను ప్రభుత్వ రంగంలోకి విలీనం చేసుకోవడం ద్వారా ఈ రెండు రంగాలను ప్రజలకు ఉచితంగా సేవలు చేసే విధంగా చేసినట్లయితే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి దుబారా ఖర్చులు తగ్గి పేదరికం నుండి సామాన్య ప్రధానికాన్ని విముక్తి చేయడానికి అవకాశం ఉంటుంది.



ఈ రకమైనటువంటి విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టిన నాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ప్రజాస్వామికవాదులు విద్యావంతులు మేధావుల మద్దతు తప్పక లభిస్తుంది. ప్రస్తుతం శ్రీ ఆకునూరు మురళి గారి సారధ్యంలో ఏర్పరచినటువంటి విద్యా కమిషన్ విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఉన్నటువంటి విద్యను ప్రభుత్వ రంగంలో కొనసాగించ డానికి సిఫారసు చేస్తుందని, రాష్ట్రంలో గత పాలనలో ఏర్పాటు చేసిన ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థానంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నెలకొల్పడం ద్వారా పూర్తిగా ప్రభుత్వ సాధీనంలోనే నాణ్యమైన విద్యను అందించాలని ప్రజలు ఈ సందర్భంగా ఆశించడం అత్యాశ కాదు పైగా గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షలకు దర్పణంగా నిలుస్తుంది. యువజన విధానము, క్రీడల విధానము, పారిశ్రామిక విధానం, ఆహార వ్యవసాయ చేతివృత్తులకు సంబంధించి ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించినప్పుడు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వ నిబద్ధతను ఆలోచన సరళిని ప్రజలు ఆదరిస్తారు మేధావులు బుద్ధి జీవులు కూడా తమ మద్దతు ప్రకటించే అవకాశం ఉంటుంది. విజయోత్సవాల సందర్భంగా మిగిలిపోయిన ఆశలు,ఆకాంక్షలను ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టడానికి చర్చ జరగాల్సినటువంటి అవసరం ఉంది అది మాత్రమే నిజమైన విజయోత్సవాలకు గీటురాయి కాగలదు. రాజకీయ పార్టీల కార్యకర్తల మధ్యన విజయోత్సవాలు కాకుండా మేధావులు, వివిధ రంగాల నిపుణులు, విద్యావంతులు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘాలు, అఖిలపక్షాలు, బుద్ధి జీవులను కూడా ఆహ్వానించడం ద్వారా ప్రభుత్వము తన చిత్తశుద్ధిని రుజువు చేసుకుంటే ప్రతిపక్షాల చిల్లర వేషాలను తిప్పికొట్టవచ్చు. ప్రజలు ప్రజాస్వామి కవాదులు మేధావుల యొక్క మద్దతును పొందవచ్చు. ఈ నేర్పు ఓర్పు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఉంటే సందర్భోచితంగా ఉంటుంది. దీనిని గమనించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు మొదటి స్థానం ఇవ్వాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ అని చెప్పుకోవడానికి వీలుంటుంది.

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# కూలీ దొరకని నాడు.. ఖాళీ కడుపులే..

- అడ్డమీది బతుకులు ఆగమేనా..?
- నీళ్లు, నీడ దిక్కే కరువు..
- పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరుగుతే పట్టించుకునే దిక్కేది..?
- ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలేవీ..

**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

అడ్డ మీద కూలీలకు పని దొరకని నాడు ఖాళీ కడుపులతో పస్తులునే దుస్థితి వచ్చింది వారికి. వారి బతుకులు ఆగమాగంగా ఉంది. ఎవరో ఒకరు వచ్చి పనికి తోలుకపోతారని, కోటి ఆశలతో ఎదురు చూడాలి. గంటలకొద్దీ ఎదురుచూసిన పనిచెప్పేవారు లేకపోతే ఆ పొద్దు పస్తులే, దీంతో ఇల్లు గడవడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితులు అడ్డమీది బతుకులు దినదిన గండంగా మారింది. అసంఘటిత కార్మికులను ప్రభుత్వం అదుకోవాల్సివుందని ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పని ప్రదేశాలలో ప్రమాదానికి గురైతే కనీసం ఆదుకునేందుకు ఈఎస్ఐ, పిఎఫ్‌ల సదుపాయం కరువైంది. ప్రమాదం జరిగి ఇప్పటికే అనేకమంది మరణిస్తున్నారు, గాయాలపాలైతున్నారు, కాళ్లు, చేతులు విరగొట్టుకుంటున్నారు. వాళ్లతో నిర్మాణ పని చేయించుకునే వాళ్ళు గాని పట్టించుకునే దుస్థితి లేదు. వీరి కోసం ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేవు. రోజువారీగా దొరికే కూలి కూడా సగటున నెలలో 15 నుంచి 20 రోజుల కూలీ దొరికితే మహా గగనం. పని దొరికినా కూడా ఇచ్చే కూలి గిట్టుబాటు గాని పరిస్థితి ఉంది.

అడ్డ మీద కూలిని భవన నిర్మాణంలో కానీ ఇతర పనిలో కానీ వాడుకుంటున్నారు. అంతస్తుల నిర్మాణంలో కూలీలుగా వెలిసే ఇటుక, ఇసుక ఏదైనా ఇతర బరువులు పది నుండి పన్నెండు అంతస్తుల ఎత్తులోకి మోయడం శారీరకమైన శ్రమతో కూడుకున్న పని. ఎంత కష్టపడ్డా గిట్టుబాటు కావట్లేదు ప్రమాదవశాత్తు కాలుజారో లేక అప్రమత్తంగా జరిగే ప్రమాదాలకు ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. కాళ్లు, చేతులు విరిగి అంగవైకల్యం, వెన్నుపూస దెబ్బతింటే జీవితాంతం మంచాలపాలైతున్న పరిస్థితి కనబడుతోంది. దీనితో ఆ కుటుంబాలు వీధిన పడుతున్నాయి. అనారోగ్య సమస్యకు గురైతే వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాళ్లకు భవన నిర్మాణ కార్మికుల ఫెడరేషన్ ఉన్నప్పటికీ ఐడెంటి కార్డులు ఇచ్చి ఈఎస్ఐ ,పిఎఫ్ సదుపాయాలు కల్పించడంలో చాలా పరిమితమైన పరిస్థితి ఉంది. కావున అడ్డా కూలీలందరినీ కార్మిక శాఖ గుర్తించి, ఐడి కార్డులు ఇచ్చి కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు సభ్యులుగా నమోదు చేయాలి. నమోదైన భవన నిర్మాణ కార్మికులకు, కూలీలకు ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించి ప్రమాదాలు జరిగే సమయంలో నష్టపరిహారం చెల్లించే విధంగా లేబర్ శాఖ చర్యలు తీసుకోవాలి. అలాగే లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి, అర్హులైన ప్రతి ఒక్కరికి గూడు జాగా కల్పించి, రేషన్ కార్డులు కల్పించాలని, అడ్డలో పనిచేసే మహిళ కార్మికులందరికీ మహిళ పథకంలో ఇల్లు మంజూరు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ స్కీములు అందరికీ అందేలా చూడాలని కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

### 16 సంవత్సరాల క్రితం వచ్చా..



16 సంవత్సరాల క్రితం పని వెతుక్కుంటూ హైదరాబాద్ కు వలస వచ్చా ,అడ్డ మీద కూలి లాగా మారను. కరోనా ముందు వరకు జీవనం బాగానే సాగేది. ఇప్పుడు ఉపాధి కరువైంది .నెల మొత్తంలో ఐదు నుంచి పది రోజుల పని మాత్రమే దొరుకుతుంది. జీవనం సాగేది కష్టమైంది, పిల్లల్ని చదివించుకోలేకపోతున్నా . అయితే, పరిస్థితులు మరింత విషమించాయి, ముఖ్యంగా బిహార్ రాష్ట్రం వంటి ప్రాంతాల నుంచి వలస కార్మికుల రాకతో. తక్కువ వేతనానికి, అధిక శ్రమకు సుముఖత చూపుతున్న ఈ వలస కార్మికులు, స్థానిక కూలీల ఉపాధి అవకాశాలను తగ్గించారు. ఇది స్థానిక ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది, మా కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది. మాకంటూ ఒక అడ్డా నిర్మించి మాకు ఉపాధి చూపించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**జి రామకృష్ణ, మేస్త్రీ**

### పొద్దుగాల అడ్డ మీదికి వస్తాం..



నేను, మా ఆయన ఇద్దరం కలిసి రోజు పొద్దుగాల అడ్డ మీదికి వస్తాం .ఎవరైనా వచ్చి పనికి తోలుకపోతే పోతాం, లేకపోతే ఇంటికె .నెల మొత్తం చూసిన పది, పన్నెండు రోజుల కంటే ఎక్కువ పని దొరకట్లేదు. 4,500 ఇంటి అద్దె కట్టలేకపోతున్నా. నిలబడి నిలబడి కాళ్లు గుంజుకపోతున్న పిల్లలను తలుచుకొని అడ్డ మీదనే ఉండాల్సి వస్తుంది. కనీసం కాలకృత్యాలు చేర్చుకుందాం అన్నా కూడా మా ఆడవాళ్లకు బాత్రూంలు కూడా లేవు. కడుపు నింపుకుందాం అనుకున్నా ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ లేదు .ఎండ కొట్టిన వానొచ్చిన ఈ రోడ్డు మీదనే మా బతుకులు.

**టీ. నాగమ్మ, మహిళా కార్మికురాలు**



### వాళ్లందరికీ కార్డులు ఇవ్వాలి..




అనేకమంది భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న వాళ్లకు కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని వాళ్లందరికీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రమాదాల సందర్భంగా కార్మికులకు పని ప్రదేశము నుండి వారి సొంత గ్రామాలకు తరలించి నష్టపరిహారము కూడా ఇవ్వడంలో యాజమాన్యాలు అక్రమాలు చేస్తున్నాయని , భవన నిర్మాణ కార్మికులు ఉన్న చట్టాలను వారి కార్మికుల పిల్లలకు, కార్మికులకు వర్తింప చేయటం లేదని నూటికి 90 మంది కార్మికులకు ఆ పథకాలు ఏవి అమలు అవడం లేదని , పథకాల ఇంప్లిమెంటేషన్ కొరకు అమలు చేయించుకోవలసిన దుస్థితి వస్తుందని, ప్రధాన భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఆయా యాజమాన్యాల నుండి ఈఎస్ఐపి వసూలు చేసే వారి పేరున జమ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తుంది.

**కీసర నర్సిరెడ్డి, సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు**

### ఇబ్బందులకు గురవుతున్నారు..



అడ్డ మీద ఎలాంటి వసతులు లేవు. బాత్రూం లేక మహిళా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వం లేబర్ డిపార్ట్మెంట్ లో ఉన్న 2700 కోట్లను వాడుకున్నారు. ఈ ప్రభుత్వం వద్ద 1700 కోట్లు ఉన్నా కూడా ఎలాంటి వసతులు కల్పించట్లేదు.హయత్ నగర్ లో ఉన్న టెలిఫోన్ టవర్ ముందు గవర్నమెంట్ ప్లేస్ లో లేబర్ అడ్డ నిర్మించి, ఒక షెల్టర్ కల్పించవచ్చు. కానీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా, వారిని గాలికి వదిలేస్తున్నారు. వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకునేది లేదు.

**సామీడి శేఖర్ రెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

## వికలాంగులకు సదరం క్యాంపులు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదరం క్యాంప్స్ ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నెల మొత్తం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి పొందడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని, బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హాస్పిటల్ నందు హాజరు కావాలని అన్నారు. హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ లు ఈనెల 17,24,31 తేదీన కంటి వికలత్వం గల వారికి 11,18 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి 12,19 తేదీలలో శారీరక మానసిక వికలత్వం వారికి 06,13,20,27 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గలవారికి క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## ఆశా వర్కర్లపై పోలీసుల దౌర్జన్యం పట్ల ఖండన

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (జనం సాక్షి)

ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని దర్నా చేస్తున్న వారిని మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు దౌర్జనంగా దాడి చేసి ,అక్రమంగా అరెస్ట్ చేయడాని త్రీవంగా ఖండిస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు . మహిళల పై జరిగిన దాడి ప్రభుత్వ దాడిగా తెలుపుతూ, మహిళను కొట్టిన పోలీసులపై చర్య తీసుకొవాలని, కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకి ఇచ్చిన హామీలు తీర్చాలని డిమాండ్ చేశారు.

## బొంరాస్‌పేట వాసికి రూ.2 కోట్ల వార్షిక వేతనం

**బొంరాస్‌పేట, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామానికి చెందిన సయ్యద్ యాసిన్ ఖురేషి( జాయింట్ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తెలంగాణ) కొడుకు సయ్యద్ అక్బర్ ఖురేషి(26)కి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఐటీ కంపెనీ అమెజాన్ లో రూ.2 కోట్ల వార్షిక వేతనంతో అమెరికాలో అప్లైడ్ సైంటిస్ట్ గా ఉద్యోగ అవకాశం లభించింది. 2019లో ఐఐటి పాట్న నుండి కంప్యూటర్ సైన్స్ లో యువకుడు బీటెక్ పూర్తి చేశాడు. 1989-90లో కొడంగల్ నియోజకవర్గంలో ఆర్ఎంపీ డాక్టర్‌గా సేవలందించిన గాంధేయవాది,అప్పటి కాంగ్రెస్ నాయకుడు దిగంగత జలాలుద్దీన్ ఖురేషి మనవడే సయ్యద్ అర్బస్ ఖురేషి. ఉన్నత స్థాయి ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**చారకొండ, డిసెంబరు 9 (జనంసాక్షి)**

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ అదినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు. అంతకముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పీహెచ్ సీ లో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్సును డిఎంహెచ్ వో స్వరాజ్యలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంబించి అంబులెన్సును నడిపారు. కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను అందజేశాడు. అనంతరం తహసిల్దార్ సునిత తో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిని జైపాల్, పానుగంటి అంజయ్య, అనిశెట్టి నాగేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యకుడు గణేష్ గౌడ్, నాయకులు గుండె శివగౌడ్, శ్రీపతిరావు, సురేందర్ రెడ్డి, కందికంటి శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పాలనలో పథకాలకు తూట్లు..?

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- రేవంత్ గోవిందా...కాంగ్రెస్ గోవిందా నినాదాలు
- తెలంగాణ భవన్ ముందు నిరసన

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న పథకాల జాడలేదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యేలతో కలసి అసెంబ్లీ ముందు నిరసనకు దిగారు. రేవంత్ గోవిందా.. కాంగ్రెస్ గోవిందా..రేవంత్ అదాని భాయి భాయి ... అనే కరపత్రంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పథకాల అమలులో ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఆదాని విషయంలో గల్లీ కాంగ్రెస్ లో ఒకలా ఢిల్లీ కాంగ్రెస్ ఒకల వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## అద్భుత ప్రగతి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం

- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వం అసలు సిసలైన ప్రజా ప్రభుత్వమని, ఏడాది కాలంలోనే అద్భుత ప్రగతిని సాధించి ప్రజల ఆదరాభిమానాలను చూడకుంటున్న తరుణంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి పరిధిలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి జోన్ పరిధి సర్కిల్ డిప్యూటీ కమిషనర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ 2కె రన్ కార్యక్రమంలో వివిధ ప్రైవేట్ స్కూల్ పాఠశాలల విద్యార్థులు, శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం పరిధి అన్ని సర్కిళ్ళ ఉప కమిషనర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అందరి సహకారంతో విజయోత్సవాలు విజయవంతం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయెత్సవాల్లో భాగంగా తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవలతో డిసెంబర్ 1 నుండి 8 వరకు ఎంతో ఘనంగా విజయెత్సవలు జరుపుకోవడం జరిగింది. ఈ విజయోత్సవాలలో భాగస్వామ్యం అయిన డివిజన్ స్థాయి,మండల్ స్థాయి అధికారులు, పోలీస్ శాఖ,పాటు అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా ఈ వారం రోజులు ప్రజా క్షేత్రంలో గ్రామ గ్రామాన క్షేత్ర స్థాయిలో పర్యటించడం ద్వారా తాండూర్ ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో అవగాహన వచ్చిందని నేటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తాండూర్ ప్రజల గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు.

## జోరుగా అక్రమ నాపరాతి దందా..

**బషీరాబాద్, డిసెంబర్ 9 (జనం సాక్షి)**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో క్యాద్గిరా, జీవన్గి గ్రామ శివాలో అక్రమార్కులు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నాపరాతి గనులో హిటాచి,జెసిబి,లారీ లు,ట్రాక్టర్లతో నాపరాతిని ఇతర ప్రాంతాలకు తరలించి ప్రభుత్వ సొమ్ముకు గండి కొడుతున్నారని ప్రజల ఆరోపణ,నాపరాతి గనుల్లో అక్రమార్కులు ఉదయం నుండి రాత్రి వరకు ప్రభుత్వ అనుమతులు లేకుండా గనులు తవ్వి నావరాతులు ఇతర ప్రాంతాలకు తరలించి లక్షలు సంపాదించుకుంటున్నారు. గనుల్లో అక్రమంగా నాపరాతులను తవ్వి ప్రభుత్వ సొమ్మును గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, స్థానికులు కోరుతున్నారు.



# కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, డిసెంబర్ 09 (జనంసాక్షి)**

ఉద్యమ నాయకుడు కేసీఆర్ నేతృత్వంలో సుదీర్ఘ కాలం చేసిన పోరాటాలు, ఆయన చేపట్టిన ఆమరణ దీక్షల వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. సకల జనులను కూడగట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణను సాధించామని, ఎవరి దయాదాక్షిణ్యాలతో వచ్చింది కాదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చిన దీక్షా విజయదివస్ ను పురస్కరించుకొని సోమవారం గోపాల్ పేట మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చిన దీక్షా విజయదివస్ ను పురస్కరించుకొని సోమవారం గోపాల్ పేట మండల కేంద్రంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి మాజీ మంత్రి నివాళులు అర్పించారు. అనంతరం గోపాల్ పేట మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే, జాగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ మరియు అమరవీరులు పోలీస్ కిష్టయ్య, యాదయ్య, సువర్ణ తదితరులకు కూడా నివాళలు అర్పించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కార్య దక్షుడైన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన అపారమైన శక్తి సామర్థ్యాలను క్రోడీకరించి 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి అధికారం చేపట్టి , బంగారు తెలంగాణ దిశగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చేపట్టి అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేశ్ గౌడ్, నాయకులు ఉంగ్లం తిరుమల్, రాజవర్ధన్ రెడ్డి, నీలస్వామి, స్టార్ రహీమ్, తిరుపతయ్య యాదవ్, శ్రవణ్ కుమార్ తో పాటు పలువురు వనపర్తి, గోపాల్ పేట మండలాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేసే జీఓ 29 రద్దు తీర్మానం చేయాలి

- నందు నామాజి డిమాండ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



బిసి లకు తీవ్ర అన్యాయం చేసే జి ఓ నెంబర్ 29 నీ వెంటనే రద్దు చేస్తూ ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేయాలనీ నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, బిజెపి జిల్లా లీగల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ జి ఓ వల్ల నైపుణ్యం ఉన్న బిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు.ఈ జి ఓ కారణంగా 50 శాతం ఉన్న బిసిలకు 50 శాతం రిజర్వేషన్ దక్కితే15శాతం ఉన్న అగ్రవర్గాల అభ్యర్థులకు 50 శాతం రిజర్వేషన్లు దక్కుతాయని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.బిసి లకు అన్యాయం చేసే 29జి ఓ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేక పోతే ఆందోళన చేపడతామనిహెచ్చరించారు.బిసిల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు చేస్తూ తీర్మానం చేయాలన్నారు.

## మాగనూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం

**మాగనూర్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే సోమవారం నుండి మండలంలో ప్రారంభించినట్లు ఎంపీడీవో రహ్మతుద్దీన్ తెలిపారు, మండలంలో మొత్తం ఇండ్ల కొరకు వచ్చిన అప్లికేషన్లు 7172 ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు వచ్చాయనీ తెలిపారు, మండలంలోని ఓబులాపూర్,పర్మాన్ దొడ్డి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ సర్వేలో సీనియర్ అసిస్టెంట్ శారద, టైపిస్ట్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## దళితుల భూములు తీసుకోవద్దు

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



సంగారెడ్డి మండల్ ఫసల్వది గ్రామంలో 599 సర్వే నంబర్లు దళితులకు సంబంధించిన భూములను ప్రభుత్వం తీసుకోవాలని ప్రయత్నించడాన్ని విరమించుకోవాలని అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ కోరారు. ఈ మెరకు సోమవారం బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ తదితరులు ఉన్నారు.

## శ్రీ స్వయంభూను దర్శించుకున్న ఎంపీ దంపతులు

**న్యాల్‌కల్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవ కాణిపాక క్షేత్రంగా విరాజిల్లుతున్న న్యాల్ కల్ మండలం, రేజింతల్ స్వయంభూ శ్రీ సిద్ధి వినాయకున్ని జహీరాబాద్ ఎంపీ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణం, పస్తాపూర్‌లోని ఓ ప్రైవేట్ ప్రాంగణంలో పంపిణీ చేయనున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ - ఉమాదేవి షట్కార్‌ల దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శించుకున్న వారిలో అధికార పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్దిలింగయ్య స్వామి ఉన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**నర్వ, డిసెంబర్ 9 (జనంసాక్షి)**




నర్వ మండల పరిధిలో పాతర్చెడ్ గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బాల్యవివాహాలు, లింగా అసమానతల గురించి అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ అనిత మరియు ఆర్థిక అక్షరాస్యత నిపుణులు విజయ్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం అయినా భేటీ బచావో బేటి పడావో పథకం పైన అవగాహన కల్పిస్తూ బాలికలకు ప్రభుత్వం ద్వారా కల్పించబడుతున్న గురుకుల, నవోదయ,కస్తూర్బా, మోడల్ స్కూల్స్ మరియు వివిధ ప్రభుత్వ పథకాల గురించి చదువు యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థినిలు చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత చదువులు చదువుకుని వాళ్ళు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని బాల్యవివాహాలను అడ్డుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098,181,14567,100 నెంబర్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య అధ్యాపక బృందం ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని ఈ అవేర్నెస్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర జెండర్ స్పెషలిస్ట్ అనిత,ఆర్థిక అక్షరాస్యత నిపుణులు విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం 42 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఇంచార్జ్ ఆర్.డి.ఓ. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

బాలల హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం భేటీ బచావో భేటీ పడవో గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ, బాలల హక్కుల చట్టాలను అమలు చేయడం అత్యంత ప్రాముఖ్యమని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, బాల్యవివాహాల నిరోధం, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలపై సమాజాన్ని ఇంకా చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. బాల బాలికల సమాన హక్కులపై అవగాహన కార్యక్రమాల ద్వారా బాలల భవిష్యత్తును కాపాడవలసిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీమతి ఆర్. స్వప్న, జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సూర్యకాంత్, నరసింహా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

- పేద విద్యార్థులను ఆదుకునేందుకు కృషి
- రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

పేద విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత విద్యావంతులుగా తయారయ్యేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటమ్మ-అశోక్ దంపతుల కుమార్తె తలారి సింధుజ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు గాను తలారి సింధుజకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువుకోవాలనే తపన ఉండి పేదరికంతో చదువుకు దూరం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ చేయూతనిస్తుందని తెలిపారు. అదేవిధంగా చదువుకు దూరమైన బడీడు పిల్లలను బడుల్లో చేర్పించేందుకు కంకణ బద్ధులమై ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువులకు ఎలాంటి అవసరం ఉన్నా తమ సంస్థ సహాయ, సహకారాలు అందిస్తుందని వివరించారు.

**భీష్మరాజ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: సింధుజ**

తాను పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు ల్యాప్‌టాప్ అవసరం ఉంటుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని అడిగిన వెంటనే ల్యాప్‌టాప్‌ను అందజేశారని విద్యార్థిని సింధుజ తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని విద్యార్థిని సింధుజ తండ్రి అశోక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికే టాలెంట్ టెస్ట్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (జనంసాక్షి)**

విద్యార్థుల శాస్త్రీయ వైఖరిని, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని, సుస్థిర అభివృద్ధి, వైఖరులను అభివృద్ధి చెందించే ఉద్దేశంతో జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ బయోసైన్స్ ఫోరం( టీవీఎస్ఎఫ్) కొల్చారం మండల అధ్యక్షులు ఎస్ . రమణ కుమార్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ రంగ పాఠశాలలలో, పాఠశాల స్థాయిలో,ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు . మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నందు ఇంగ్లీష్ మీడియం విభాగంలో జే . అక్షయ్ కుమార్ ప్రథమ స్థానం, బి . అక్షయ ద్వితీయ స్థానం, తెలుగు మీడియం విభాగంలో డి . నౌషిన్ ప్రథమ స్థానం, టి.దయాశీల ద్వితీయ స్థానం పొందారు. మండల స్థాయి ప్రథమ ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు డిసెంబర్ 18వ తేదీన జిల్లాస్థాయి జీవశాస్త్ర టాలెంట్ పంపడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సత్యనారాయణ రావు, ఎంపీడీఓ కృష్ణవేణి ,మండల ప్రధాన కార్యదర్శి, ఏ. రాజ్‌కుమార్, కోశాధికారి విజయ నిర్మల , మండలంలోని వివిధపాఠశాలల,జీవశాస్త్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు లావణ్య, భూలి, వినోద, సుధాకర్, పోచయ్య, సీఆర్పీలు శ్రీనివాస్, సాయి కుమార్ పాల్గొన్నారు.

# పిల్లిగుండ్ల రోడ్డును పట్టించుకునేదెవరూ..?

- కాలనీవాసులకు ఇబ్బందులు

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న పిల్లిగుండ్ల కాలనీలోకీ వెళ్లటానికి రహదారులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. డెలివరీ కొరకు హాస్పిటల్ వెళ్లాలన్న, 108అంబులెన్స్ రావడానికి, అత్యవసర సమయంలో అగ్నిమాపక వాహనం కూడా రాలేని పరిస్థితుల్లో రోడ్డు మార్గం ఉందని, దీంతో పిల్లిగుండ్ల కాలనీ ప్రజలు ఆసుపత్రికి వెళ్లాలన్న, పట్టణంలోకి రావాలన్నా, చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లి రావడానికి రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని, కాలనీలోనికి వెళ్లే మెయిన్ రోడ్డు కూడా సరిగా లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రింగ్ రోడ్డు నుండి కాలనీలోకి వెళ్లేందుకు రోడ్ మార్గానికి ఉన్న కనీసం మట్టిరోడు కూడా సరిగ్గా లేదని పిల్లిగుండ్లు గుంతల మయంతో ఉన్నదని ప్రజలు వాపోయారు. పిల్లి గుండ్ల కాలనీలో 350 ఇల్లు ఉన్న ప్రజలకు సరైన వసతులు లేవని, రాత్రివేళ రహదారి వెంట విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పిల్లిగుండ్ల కాలనీలో రహదారులు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మిషన్ భగీరథ త్రాగు వాటర్ 10 శాతం ల్యాండ్ దగ్గర చిన్న పైపు కనెక్షన్ ఇవ్వాలని,ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన,ఆ విషయాన్ని గతంలో ఉన్న ఏఈ పది రోజుల్లో చేస్తామని సంవత్సరం అవుతున్న ఇంతవరకు చిన్న కనెక్షన్ ఇవ్వడం లేదని,త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని గతంలో కౌన్సిలర్ విష్ణు ప్రియ దౌలు ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లారని,మునిసిపల్ మీటింగ్ పెట్టినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రాజకీయ ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మార్గం ఏర్పరచగలరని, త్రాగునీటి కష్టాలను కూడా తీర్చగలరని కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి గారు.. మీరు ఇచ్చిన హామీలు అమలు పర్చాలి..

**తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని**

**గత 4 రోజులుగా నిరాహార దీక్షలు......**

**సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్...**

**తుంగతుర్తి డిసెంబర్ 9 (జనం సాక్షి)**



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ క్రమబద్ధీకరిస్తారని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ మాటలు నిలబెట్టు కోవాలనిమండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కసర బోయిన మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సమగ్ర శిక్ష తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శాంతి రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ మేరకు వంట వార్పు కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .గత ఏడాది సెప్టెంబర్ 13న దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల వద్దకు వచ్చి నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే టీ తాగి వచ్చే లోపల తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీ సమస్యలు ప్రభుత్వానికి ఇబ్బంది పెట్టేలగా లేవని అన్ని సమంజసమని ఆయన తెలిపారు. నమ్మి ఉద్యోగులు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన నేటికి 368 రోజులు పూర్తయినప్పటికీ ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేకపోగా బాధాకరమన్నారు. గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసులు ప్రభుత్వానికి అందించారు 6, 7, 8, 9 తారీకు నాలుగు రోజులపాటు అన్ని మండల కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోతే రేపటినుండి అన్ని జిల్లా కార్యాలయాల్లో ఎస్ఎస్సి ఉద్యోగులు 22000 మంది మీ నిరవధిక సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. గత 16 ఏళ్లుగా వివిధ విభాగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22,000 మంది ఉద్యోగులు ఎస్ఎస్సి పరిధిలో పనిచేస్తున్నారని ఇప్పటికి 5000 నుండి 20వేల వరకు మాత్రమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం మహిళలకు వేతనంతో కూడిన 180

రోజుల ప్రసూతి సెలవులు ,ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్ వంటి వాటిని కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అరకొర వేతనాలతో జీవితాలు వెల్లదీస్తున్న తమను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది కాలంలో అనేక విజ్ఞప్తులు,విన్నపాలు ఇచ్చిన తమ బాధలు పట్టించుకోవడంలేదని వాపోయారు. అనంతరం మండల విద్యాధికారి బోయిని లింగయ్య సహకారంతో నిరసనగా వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమం లో ఎస్ఎస్సి ఉద్యోగులు వసంత, శ్రీను, ఉపేందర్, జ్యోతి, సరిత, విజయలక్ష్మి, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

# సోనియా వల్లే తెలంగాణ

**పటాన్చెరువు డిసెంబర్9(జనంసాక్షి)**



నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని పార్టీని పణంగా పెట్టి తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసినిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని రాజకీయ ప్రకంపనలు వచ్చినా అన్నింటినీ తట్టుకుని తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారుల దశాబ్దాల ఆకాంక్షలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. తల్లి సోనియమ్మ కృషితోనే అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. సోనియా మీద అభిమానంతోనే, ఆమె త్యాగాలను గుర్తించి, తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రాన్ని ఇచ్చారన్న గౌరవంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అధికారం కట్టబెట్టారన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఇందిరమ్మను గుర్తుచేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని వివరించారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడ్డ అన్ని వర్గాలను గుర్తించి సమ న్యాయం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగేముక్కోటి ఏకాదశి ముందస్తు ఏర్పాట్లు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాచలం, డిసెంబర్ 9 (జనం సాక్షి):**



నేడు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జనవరి 9, 10 తేదీలలో నిర్వహించే తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం ఉత్సవాలో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం ఉదయం 11:30 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## ఐకెపి వివోలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**నారాయణఖేడ్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



ఐకెపి వివోలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్ వేతనం 18 వేలుగా నిర్ణయించాలని, 20 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ,వివో ఏ లకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు సంఘం జిల్లా అధ్యక్షులు ఏం.నగేష్ అన్నారు. సోమవారం ఐకెపి వివో ఎలా నారాయణఖేడ్ డివిజన్ సమావేశం నారాయణఖేడ్ ప్రాంతంలోని ఐబి లో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జి .సాయిలు, ఎం. నగేష్ మాట్లాడుతూ వివో ఏలు గత 22 సంవత్సరాల నుంచి నిరుపేదల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న కనీస వేతనం చట్టపరమైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోరాటాలు సమ్మెళ సందర్భంగా ప్రభుత్వాలు వేతనం పెంచుతామని, సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినా ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వస్తే ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇతర సౌకర్యాలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి దాదాపు సంవత్సరం అవుతున్న నేటికీ పరిష్కారం లేదని వెంటనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్ వేత్తనం 18 వేలునిర్ణయించి నేరుగా సెరుపు కార్యాలయం నుంచి ఐకెపి వివో లకు వేతనాలు ఇవ్వాలని ఇన్సూరెన్స్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోయే కాలంలో పోరాటాలకు ఐకెపి వివో ఏలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, వివో ఎల్ నాయకులు మల్లయ్య, నాగరాజు, యేసు, సావిత్రి, రాములు, విజయ్, రమేష్ వివోఏలు పాల్గొన్నారు.

## బిందె సేవతో ప్రారంభమైన పాల్వాయి జాతర బ్రహ్మోత్సవాలు



**మల్దకల్ డిసెంబర్ 9(జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని పాల్వాయి గ్రామంలో ప్రతి ఏటా జరిగే నల్లారెడ్డి,చింతలముని బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం గ్రామ భక్తులు బిందె సేవలో పాల్వాయి గ్రామం నుండి గద్వాల తీరంలోని కృష్ణా నదికి కాలి నడకతో బయలుదేరి అక్కడనుండి నీటిని తీసుకుచ్చారు.వీరికి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు.గ్రామ ప్రజలు నీటి బిందెలతో వీరు నడిచే తోవను నీటితో శుద్ధికరణ చేస్తూ, చింతలముని,రంగస్వామి ఆలయం వరకు పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి చింతలముని రంగస్వామి క్షీరాభిషేకంతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం రాత్రి 10 గంటలకు చింతలముని రంగస్వామి ఆలయం నుండి దశమి కట్టవరకు రథోత్సవం చేపట్టనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ బిందెసేవ కార్యక్రమంలో పాల్గొనగా చెప్పులు వేసుకుని వారి వెంట నడుచుకుంటూ వెళుతున్నారు.

# పడకేసిన "ప్రత్యేక పంచాయతీల పాలన"



**న్యాల్‌కల్‌లో సమస్యలతో సతమతమౌతున్న జనాలు**

**దృష్టి సారించని జిల్లా ఉన్నతాధికారులు**



**న్యాల్‌కల్, డిసెంబర్ 09 (జనంసాక్షి)**

న్యాల్‌కల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పంచాయతీల పాలన పడకేసింది. ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అధికమవ్వడంతో పాటు, పంచాయతీలకు నిధుల కొరత, అధికార, విపక్ష పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు చేతు లెత్తేయడం, కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ, తదితర కారణాలతో గత కొన్ని మాసాలుగా మండలంలో "ప్రత్యేకాధికారుల పంచాయతీల పాలన" పడకేయడంతో ఆయా గ్రామాల్లోని ప్రజానీకం పలు సమస్యలతో సతమతమవుతున్నారు.

**రేయింబవళ్లు వెలుగుతున్న విద్యుత్ దీపాలు**



సర్పంచుల పాలన ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనతో మండలంలోని పలు గ్రామాల్లో పలు సమస్యలతో ఆయా గ్రామస్తులు చిన్నపాటి సమస్యలతో సతమతమవుతున్నారు. జన సంచార ప్రదేశాలు, త్రాగు నీటి సరఫరా ట్యాంకులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాల ఆవరణ, ఆరోగ్య ఉప కేంద్రాలు, తదితర ప్రభుత్వ సేవా కేంద్రాల వద్ద పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మండల కేంద్రమైన న్యాల్ కల్, టేకూర్, చాల్కి, గంగ్వార్, డప్పుర్, అత్నూర్, వడ్డీ, రాఘవపూర్, తదితర గ్రామాల్లో పారిశుద్యం లోపించడంతో పాటు రేయింబవళ్లు వీధి దీపాలు వెలుగుతూనే ఉంటాయి. గత కొన్ని మాసాలుగా మిషన్ భగీరథ నీటి సరఫరా తరచుగా నిలిచి పోవడంతో మండలంలోని ప్రజానీకం తీవ్రమైన త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. త్రాగునీటి సరఫరాను అందించే కార్మికులకు నెలల తరబడి గౌరవ వేతనం అందకపోవడంతో విధులను బహిష్కరించారు. విధులను బహిష్కరించడంతో ఏకంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని 72 గ్రామాలకు భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. పలువురు పంచాయతీ అధికారులు అదనపు బాధ్యతలను ఆసరాగా చేసుకుని సకాలంలో గ్రామ పంచాయతీలకు హాజరు కాలేకపోతున్నారనే ఆరోపణలు సైతం వెల్లు వెత్తుతున్నాయి. ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం.. "ప్రజాపాలన విజయోత్సవాలను" కొనసాగిస్తుంటే మండలంలోని పలు గ్రామాల్లో మాత్రం చిన్నపాటి సమస్యలను సైతం పరిష్కరించలేని పరిస్థితి నెలకొంది. చిన్న పాటి చినుకు పడితే చాలు వీధులన్నీ చిత్తడి చిత్తడిగా మారి రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. ప్రభుత్వం, ఆయా శాఖలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి**

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల**

**వీపనగండ్ల డిసెంబర్ 10 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి మంజుల అధ్యక్షతన హింస వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో ఏదో ఒక రూపంలో మహిళల మీద హింస, అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని, పాలకులు ఎవరు మారినా మహిళలపై జరిగే హింసని అరికట్టలేకపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. మహిళలపై అత్యాచారాలకు హింసకు మూల కారణమైన మద్యం, డ్రగ్స్ మత్తు పదార్థాలను నియంత్రించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని వాపోయారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మనుధర్మ శాస్త్రాన్ని ఆచరణలోకి తేవాలని మహిళలు వంట ఇంటికే పరిమితం కావాలని భర్తకు సేవ చేయడం పిల్లలను కనడం మాత్రమే భార్య పని అని ప్రచారం చేయడం మహిళలపై జరుగుతున్న హింసకు ప్రధాన కారణం అన్నారు.ఎన్ని చట్టాలు చేసినా రాజకీయ నాయకులకు డబ్బున్న వాళ్లకు చట్టాలు చుట్టాలు గా మారాయని మహిళలకు రక్షణ కల్పించలేక పోతున్నాయని అన్నారు. మహిళా సాధికారతకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని మహిళల ఆరోగ్యానికి విద్యకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని ఆమె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పాఠశాల ఎస్ఓ అరుణ మాట్లాడుతూ. .నేటి మహిళలు బాలికల మహిళా చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు మమత, పారిజాతం ఐద్వా గ్రామ కమిటి సభ్యులు శివలీల, ,లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి

**మేడ్చల్, డిసెంబర్ 09 (జనంసాక్షి)**

మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు అందాయన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 9 (జనం సాక్షి )**


ప్రజావాణిలో వివిధ రకాల 74 ఫిర్యాదులు అందాయి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 74 ఫిర్యాదులు అందాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంతలతో వాహనదారుల చింత

**బొంరాస్ పేట, డిసెంబర్ 9 (జనంసాక్షి)**



బొంరాస్ పేట,తుంకిమేట్ల గ్రామాల్లో ప్రతి ఆదివారం నిర్వహించే వారంతపు కూరగాయల సంతలు రోడ్డుపై ఇరువైపులా నిర్వహించడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.తుంకిమేట్ల గ్రామంలో కూరగాయల సంతకు ప్రత్యేక షెడ్డు ఏర్పాటు చేసేందుకు గతంలో శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ శిలాఫలకానికే పరిమితమైన కూరగాయల షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఇబ్బందులు లేకుండా కూరగాయల సంతను తరలించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అసలే హైదరాబాదు నుండి బీజాపూర్ జాతీయ రహదారి తుంకిమేట్ల గ్రామం గుండా వెళ్లడంతో పక్కనే కూరగాయల సంత రోడ్డుపై నిర్వహించడంతో ఎటువైపు ప్రమాదం దూసుకొస్తుందో అర్థం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటీవల చేవెళ్ల మండలం ఆలూరు దగ్గర రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న చిరు వ్యాపారులపై లారీ దుసుకొచ్చి 10 మంది చనిపోయిన సంఘటన విధితమే. నిత్యం హైదరాబాద్ నుండి బీజాపూర్ జాతీయ రహదారి,తుంకిమేట్ల నుండి కోస్గి రోడ్డులో వందల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉంటాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుపై కూరగాయలు సంతలు నిర్వహించకుండా ప్రత్యేక కూరగాయల షెడ్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## టీకా బండ్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (జనంసాక్షి):**



అధిక ప్రమాదం ఏరియాల్లో వంద శాతం టీకాలు ఇవ్వాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.సోమవారం జిల్లా సమీకృత ప్రాంగణములో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖా వారి ఆధ్వర్యంలో మూడు సంచార ద్విచక్ర టీకా బండ్లను జెండా ఊపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అధిక ప్రమాదం ఏరియాల్లో టికా బండ్ల ద్వారా పట్టణ మారుమల బస్తీలలో మురికివాడలలో, ప్రజారవగా పాయింట్లు, జాతరలు, జన సంతత అధికంగా కల్గిన ఆహసంతో ఆరోగ్య సిబ్బంది బండ్ల ద్వారా చేరుకొని నూటికే నూరు శాతం టీకాలు పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖదకారి డా. బి వెంకటేశ్వర్ రావు,జిల్లా అధికారి డా. ఇబా హయల్, డిప్యుటి డిఎంఎచ్ఓ డాక్టర్ రాకేష్, డిపిఓ అక్రమ్, వైద్య ఆరగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు**

**హయత్ నగర్, డిసెంబర్ 9 (జనంసాక్షి)**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాంటి నార్కోడిక్స్ బ్యూరో ఆదేశాల ప్రకారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ పట్ల అవగాహన కొరకు యాంటి నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ బాగ స్వాములు కావాలని వారు అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి.నరసింహ, ఐ క్యు ఏ సీ కోఆర్డినేటర్ డి. మధు, యు జి సి కోఆర్డినేటర్ డా. ఇందిరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఈ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, ఎన్ సి సి ఆఫీసర్ డా. ఏ. యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ డా. అనిత, లైబ్రేరియన్ డా. ఏ. దుర్గాప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 10 డిసెంబర్ 2024 తెలంగాణ

# బియ్యం దోపిడీ ముఠా ఆటకట్టించేందుకు సిట్

- అందరి కళ్లుగప్పి విదేశాలకు బియ్యం తరలింపు
- ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

**అమరావతి, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం నియమించిన " సిట్" పేదల బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుందని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అక్రమ అవినీతి బియ్యం వ్యాపారంతో కాదు, సక్రమమైన ఎగుమతులు - దిగుమతుల వ్యాపారంతో అనే విషయాన్ని గుర్తు పెట్టుకొవాలని అన్నారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే, కాకినాడ పోర్టు నుంచి రెట్టింపు బియ్యం విదేశాలకు వెళ్లిందని లెక్కలు చెబుతున్నాయన్నారు. పేదల బియ్యం దోపిడీ పైన "సిట్" అనగానే కలుగులో ఉన్న అవినీతిపరులు స్టాండ్, అటెన్షన్ అండ్ రన్ అనే పరిస్థితికి వచ్చారని చెప్పారు..ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బియ్యం ఎగుమతి చేస్తున్న నౌకను ఆపడం వెనక ఉన్న స్ఫూర్తి ముఖ్యమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16 వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరమని తెలిపారు. ప్రస్తుతం దాదాపు రూ.10 వేల కోట్లు కేంద్రానికి, రూ.6 వేల కోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుందని అన్నారు. "గడచిన ఐదేళ్లలో మొత్తం రూ.80 వేల కోట్లు ఖర్చు అయితే కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు ఖర్చు అయ్యింది. 2019 - 24 మధ్య పేదలకు అందాల్సిన రూ.80 వేల కోట్ల ఉచిత బియ్యంలో సింహ భాగం అవినీతిపరులకు ఆదాయ మార్గంగా మారింది. పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దోపిడీతో వారి కడుపు కొట్టి జేబులు నింపుకోవాలని చూస్తున్నారు. అర్హులైన పేదల ఆకలి తీరేవిధంగా బియ్యం పంపిణీలో సంస్కరణలు సూచించాల్సిన అవసరం ఉంది. పేదలకు పట్టెడు అన్నం పెట్టడానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావురూ. 2/- కిలో బియ్యం పథకం ప్రారంభించారు. పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రారంభించారు. దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఇచ్చే బియ్యం అదనం. గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన వాస్తవిక సమాచారంతోనే ప్రజలతో కలిసి ముందుకెళు_న్నాం. 10 అక్టోబర్ 2024న సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులను ప్రభుత్వ ఉచిత బియ్యం సమీక్ష కోసం సమాచారాన్ని అడగాం. బియ్యం దోపిడీ పైన సమాచార హక్కు చట్టం ద్వారా జూలై 2022లో మొదలైంది. 11 నవంబర్ 2022న లభించిన పూర్తి సమాచారంతో మొదటిసారి స్థానిక, జాతీయ మీడియా ద్వారా బియ్యం దోపిడీ పైన మేము వివరాలు ఇవ్వడం జరిగింది. పలు సందర్భాల్లో బియ్యం అవినీతి పైన ప్రశ్నిస్తూనే టీడీపీ జాతీయ కార్యాలయంలో 22 ఏప్రిల్ 2024న కూటమి నాయకుల బియ్యం దోపిడీ లెక్కలతో సహా వివరించాం.15 అక్టోబర్ 2024 న సివిల్ సప్లై అధికారులతో చర్చించినప్పుడు చాలా సంస్కరణలు ప్రస్తావనకు వచ్చాయి" అని లంకా దినకర్ తెలిపారు.

# ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోం

**వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11సీట్లు కూడా రావు : హెూంమంత్రి వంగలపూడి అనిత**

**విజయవాడ,డిసెంబర్9 (జనంసాక్షి):**
వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఇప్పుడొచ్చిన 11 సీట్లు కూడా రావని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం విజయవాడలోని సబ్‌జైల్‌ను పరిశీలించారు. అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి రావడం జరిగిందని, మౌలిక వసతులపై ఆరా తీశామని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. జైలుఅధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతోందని, రెండు రోజుల్లో నివేదిక వస్తుందని త్వరలో చర్యలు తీసుకుంటానమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో హెూంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తప్పులు బయటపడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయి తన స్థాయి.. వయసును మరిచిపోయి నోటికొచ్చినట్లు చిల్లరగా మాట్లాడుతున్నారని.. ఇది మంచి పద్ధతి కాదని.. ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నామని అన్నారు. విజయసాయి ఎన్ని రకాలుగా సీఎం చంద్రబాబును తిట్టినా.. బురద జల్లినా.. పవన్ కల్యాణ్‌కు.. తమకు మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నించినా.. ఏం చేసినా.. 'నిన్ను మాత్రం వదిలిపెట్టేదిలేదని' హెూంమంత్రి హెచ్చరించారు. విజయసాయి రెడ్డి ఎంతమంది వద్దకు వెళ్లి ఎన్ని రకాలుగా మాట్లాడినా, తన గురించి విమర్శలు చేసినా ఏం భయపడేదిలేదని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ప్రజల సొమ్ము తిన్నారని, ఆస్తులు కొల్లగొట్టారని.. ఈ అంశాలపై విచారణ జరుగుతోందని అన్నారు. ఏ తప్పు చేయకపోతే విజయసాయి రెడ్డికి భయమెందుకు.. ధైర్యంగా ముందుకొచ్చి విచారణ చేసుకోమని చెప్పాలన్నారు. అవన్నీ వదిలేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అనిత మండిపడ్డారు. తాము చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని.. అవన్నీ వదిలేసి టాపిక్‌ను డైవర్టు చేసే విధంగా మీడియా ముందు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదే విధంగా వైఎస్సార్‌సీపీ నేతలు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా రావని హెూమంత్రి అనిత జోష్యం చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. నిందుతులను వదిలిపెట్టేదిలేదని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్‌కు పోలీస్ స్టేషన్‌లో రాచమర్యాదలపై ఓ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకున్నామని హెూంమంత్రి తెలిపారు.

# రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు..

**జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన**



**న్యూఢిల్లీ, డిసెంబర్9 (జనంసాక్షి):**
ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

# ప్రజావాణికి 49 దరఖాస్తులు

- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలోని ప్రజలు వివిధ సమస్యలపై ప్రజావాణిలో అందించే ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పి.రాంబాబు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 49 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అర్జీదారుల నుండి అర్జీలను జడ్పి సీఈఓ వివి.అప్పారావుతో కలిసి స్వీకరించారు.ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని, సూర్యాపేట జిల్లాలోని రూరల్ ప్రాంతం నుండి 250684, సూర్యాపేట అర్బన్ ప్రాంతం నుండి 58378, జిల్లాలో మొత్తం 309068 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల ఇన్స్ట్రక్షన్స్ మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం వెంటనే ప్రారంభించాలని తెలిపారు. దరఖాసు_దారులకు సంబంధించిన అన్ని వివరాలు, అలాగే అర్హులైన దరఖాస్తుదారుడి ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి లోపల, బయట ఫోటోలు,కొత్తగా నిర్మించ తలపెట్టిన స్థలం దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. డిసెంబర్ చివరికల్లా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిటిడిఓ శంకర్, డిఈఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డి, డిఏహెచ్ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాస్ నాయక్, సిపిఓ ఎల్. కిషన్, ఎల్డీఎం బాపూజీ,ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారిణి లత ,డీఎఫ్ఓ సతీష్ కుమార్, డిటిఓ రవికుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చటం దురదృష్టకరం..**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు**



**దేవరకొండ డిసెంబర్ 9 (జనంసాక్షి):**
దేవరకొండ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదేశాల మేరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. కేసీఆర్ దీక్షా దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రన్నికి నిజమైన విజయ దివాస్ అని అన్నారు. కెసిఆర్ సుదీర్ఘ పోరాటం వల్లే డిసెంబర్9 తెలంగాణ ప్రకటన అని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్ళు పెడుతుంది అని అన్నారు.కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపింది తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదనీ,తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారనీ అన్నారు.తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే.. గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, రామావత్ రమేష్ నాయక్, ఖాదర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

- సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా హుజూర్ నగర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు నుండి లక్కవరం టు శ్రీనివాసపురం వరకు రోడ్ల పక్కన మట్టి కొట్టకపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. రహదారిపై గుంటలు ఏర్పడడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, అధికారులు వెంటనే రోడ్డుపై గుంటలు పూడచ్చాలంటూ సోమవారం మండల పరిధిలోని సిపిఎం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ బైపాస్ నుండి లక్కవరం, శ్రీనివాసపురం వరకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో రోడ్లపై ఏర్పడిన గుంటలను పట్టించుకోకపోవడం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ రహదారిపై రైతులు ధాన్యం బస్తాలు, ట్రాక్టర్ల పై తీసుకెళ్తున్న సమయంలో గుంటలలో బస్తాలు పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ రహదారిపై ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని, మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారని వాపోయారు. వెంటనే గుంటలు పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు పట్టించుకోనట్లు అయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, లక్కవరంలో రోడ్డుపై ఉన్న గుంటలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను, మండల కమిటీ సభ్యురాలు తంగళ్ళ .వెంకట చంద్ర, నూకల. లక్ష్మీనరసమ్మ, .సైదమ్మ, బొమ్మ గాని. సైదులు, తంగిళ్ళ. గోపరాజు, కట్ట .కృష్ణరావు, పారుపల్లి. శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించండి

**కలెక్టర్ హనుమంత రావు**



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రజ లందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి అధికారు లకు సహకరించాలని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తు లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకా నికి ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారి వివరాల సేకరణను మొబైల్ యాప్ లో పొందుపరచడానికి ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జియో టాకింగ్ ద్వారా ఫోటో తీసుకోబడుతుందనీ తెలిపారు. గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వచ్చే సిబ్బందికి ఇంటి స్థల ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలు, ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో కోరారు. ఏమి అయినా సందేహాలు వుంటే గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా జిల్లా కలెక్టరేట్ లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 08685293312 ను సంప్రదించ వచ్చని కలెక్టర్ కోరారు.

# రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

**జేపీసీ పాదయాత్ర కు స్పందన..**

**కుడ కుడ నుండి నూతనకల్ వరకు ప్రారంభం అయిన మరమ్మతు పనులు..**



**ఆత్మకూరు ఎస్.. డిసెంబర్ 9 (జనంసాక్షి):**
సూర్యాపేట- దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చివేసేందు సోమవారం అధికారులు పనులు కుడ కుడ నుండి నూతనకల్ వరకు రోడ్డుపై ఉన్న గుంతలను మరమ్మతులు చేసేందుకు సోమవారం పనులు ప్రారంభించారు.రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ ఆదివారం ఆత్మకూరు ఎస్ మండలం జేఏసీ కోటినాయక్ తండ నుండి ముక్కుడిదేవులపల్లి స్టేజి సమీపం వరకు 12 కిలోమీటర్లు చేపట్టిన పాదయాత్ర కు స్పందించి అధికారులు రోడ్డు మరమ్మతుల ను ప్రారంభించారు. రోడ్డు మరమ్మతులకు స్పందించిన ప్రజాప్రతినిధులు అధికారులకు ఆత్మకూరు ఎస్ జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు జేఏసీ అధ్యక్షుడు భూపతి రాములు,గౌరవాధ్యక్షుడు దండా వెంకట్ రెడ్డి, గంపల కృపాకర్, దొంతగాని కారుణాకర్, గుండు వెంకన్న, పందిరి మాధవ రెడ్డి, మెడి కృష్ణ,సాయి కుమార్, తెలిపారు.

# డిసెంబర్ 11 న ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ - నల్లగొండకు రాక

**ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాల నాయకుల నుంచి బుధవారం 11 నుంచి 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరణ**

**కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
డిసెంబర్ 11న ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నల్లగొండకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. యస్.సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమీషన్ బుధవారం విచారణ కమీషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా (నల్లగొండ, సూర్యాపేట, మరియు యాదాద్రి భువనగిరి) పరిధిలో బహిరంగ విచారణకు డిసెంబర్ 11 న నల్లగొండ జిల్లాకు రానున్నందున ఉమ్మడి నల్లగొండ (నల్లగొండ, సూర్యాపేట, మరియు యాదాద్రి భువనగిరి) యస్.సి కులాల సంఘ నాయకులు, అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయము లో హాజరై తమ వినతులు సమర్పించాలని షెడ్యూల్డ్ కులాల సంఘ నాయకులకు తెలిపారు. ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 2:00 గం ల వరకు డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపినారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన డాక్టర్ కస్తూరి అనిల్ కుమార్

**చిలుకూరు,డిసెంబర్ 09(జనంసాక్షి):**
ప్రజలకు అత్యవసర సమయాల్లో సత్వర వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి 108 నూతన అంబులెన్స్ లను మంజూరు చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం వైద్యాధికారి కస్తూరి అనిల్ కుమార్ 108 అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు పి.హెచ్.సి లో 108 అంబులెన్స్ 24/7 అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108కు ఫోన్ వచ్చిన వెంటనే ఇక్కడ నుండి సర్వీస్ ఉంటుందని తెలిపారు. అంతేకాక అత్యవసర పరిస్థితుల్లో స్థానికులు నేరుగా వచ్చి 108 సేవలను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిమ్మల సుభాష్, ప్రియాంక, సుశీల, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు. మండలానికి అంబులెన్స్ కేటాయించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# రోడ్డు వేయాలని కదం తొక్కిన కామ్రేడ్స్

**మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు బిటి రోడ్డు నిర్మించాలని సిపిఎం పాదయాత్ర**

**మండల పరిషత్, పంచాయతీరాజ్ కార్యాలయం ముందు ధర్నా**




**రామన్నపేట, డిసెంబర్ 9 (జనంసాక్షి):**
మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని, పల్లెపాడు వరకు అస్తవ్యస్తంగా ఉన్న గుంతలను పూడ్చి నూతన రోడ్డు వేయాలని మునిపంపుల నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు సిపిఎం మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు ఉన్న మట్టి రోడ్డు వర్షం వస్తే చిత్తడి, చిత్తడిగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్నాయని అన్నారు.నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు,రైతులు,వ్యవసాయ కూలీలు,గీత కార్మికులు, మత్స్యకారులు ముఖ్యంగా అనాది కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న బోటిమీదగూడంలో స్థిర నివాసం ఏర్పరచుకుని జీవనం గడుపుతున్నారు ప్రజలు.పాలకులు,ప్రభుత్వాలు మారుతున్నా అత్యంత అద్వానంగా తయారైన మట్టి రోడ్డు రూపురేఖలు మారలేదు.చినుకు పడితే నేలంతా బురదమయంగా మారి గుంతలతో ప్రయాణం ఇబ్బంది అవుతుంది .బోటిమీద గూడంలో సుమారుగా 250 మంది జనాభ జీవనం గడుపుతూ ప్రతీ చిన్న అవసరానికి గ్రామంలోకి రావాల్సి ఉంటుంది.ఇదే దారివెంట లక్ష్మాపురం నుండి ఈ ప్రాంత ముఖ్యమైన దేవస్థానం వేములకొండకు పరిసర గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి.నిత్యం వందలాది మంది ప్రయాణికులు,వాహనాలు,గ్రామస్థులు రేయి,పగలు తిరుగుతుంటారు.రోడ్డు ప్రమాదకరమైన గుంతలు ఏర్పడటంతో కనీసం ద్విచక్ర వాహనం పోలేని పరిస్థితి.కార్లు,ఇతరవాహనాలు రేగడి బురదకు కనీసం కదిలే పరిస్థితి ఉండదు.నిత్యం పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు చెప్పులు చేతిలో పట్టుకుని బురదలో దిగి నడుచుకుంటు పోవాల్సిన దుస్థితి ఏర్పడింది.అత్యవసర ఆరోగ్య పరిస్థితి ఏర్పడితే అంబూలేన్స్ రాలేని దుస్థితి,పాఠశాల విద్యార్థులకు బస్సు రాదు,మత్స్యకారుల చేపలకు లారీలు రాలేవు,వ్యవసాయ అవసరాల రిత్యా చెరుకు,కూరగాయలు,ఫౌల్ట్రీఫాం ఫీడ్ లారీలు రాలేని దుస్థితి ఏర్పడింది. ఈ రహదారికి రోడ్డు సరిగ్గా లేక పోవడంతో మిగతా ప్రాంతాలతో పోల్చుకుంటే భూముల రేట్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పరిపాటిగామారింది. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దశలవారీగా గత కాలం నుండి నాలుగు కోట్లు సాంక్షన్ అయిందని పంచాయతీరాజ్ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు అమలు కావడం లేదు కాబట్టి వెంటనే నిధులు కేటాయించి బిటి రోడ్డు అన్నారు. అదేవిధంగా రామన్నపేట నుండి పల్లెపాడు వరకు రోడ్డు వస్తా వేస్తాంగా మారి గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నవి నూతన రోడ్డు నిర్మాణం చేయాలి. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సూపరిండెంట్ కు పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిఇ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు జంపాల అండాలు, మాజీ ఎంపీటీసీ మేకల కృష్ణ, తోలుపునూరి శ్రీనివాస్, నోముల రమేష్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివ కుమార్, నాయకులు తాళ్లపల్లి జితేందర్ తలుపునూరి చంద్రశేఖర్ బూడిద బిక్షం, ఉంద్రాతి నర్సింహా, జంపాల ఉమాపతి, పులిపాలుపుల నాగార్జున, మేడి బాషయ్య,కుక్కడుపు స్వామి,గంటెపాక శ్రీకృష్ణ, తాళ్లపల్లి హేమలత, బొడ్డుపల్లి సంధ్య, బూడిద లక్ష్మి, ఎడ్ల ధనమ్మ, అశ్విని, తుర్కపల్లి నరేష్, పోగుల ఉపేందర్, జోగుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..




మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారా? అయితే, మీకో గుడ్‌న్యూస్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలే కీలక నిర్ణయం తీసుకుంది. మ్యూచువల్ ఫండ్స్ రికరింగ్ పేమెంట్స్ కోసం ఆటో డెబిట్ లిమిట్‌ను రూ.1 లక్షకు పెంచింది. దీంతో ఎలాంటి ఓటీపీ అథెంటికేషన్ లేకుండానే బ్యాంక్ అకౌంట్ నుంచి పేమెంట్స్ చేయొచ్చు. ఆ వివరాలు తెలుసుకుందాం.

మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లు ఇకపై ఇ-మ్యాండెట్స్ ద్వారా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేకుండానే ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ మొత్తం ఇన్వెస్ట్ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అవకాశం కల్పిస్తోంది. ఇది ఫండ్స్ ఇన్వెస్టర్లకు మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో తీసుకున్న వివిధ నిర్ణయాలను గత శుక్రవారం ప్రకటించారు గవర్నర్ శక్తికాంత దాస్. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్, క్రెడిట్ కార్డు బిల్స్ పేమెంట్స్ వంటి కేటగిరీలకు చేసే ఆటో డెబిట్ రికరింగ్ పేమెంట్లలో ఏఎఫ్ఏ అవసరం లేకుండానే చేసే పేమెంట్ల పరిమితిని రూ.1 లక్షకు పెంచుతున్నట్లు తెలిపారు.

గత శుక్రవారం మానీటరీ పాలసీ కమిటీలోని నిర్ణయాలను వెల్లడించారు గవర్నర్ శక్తికాంత దాస్. కీలక పాలసీ రేటు రెపో రేటును యథాతథంగా 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇది వరుసగా ఐదోసారి వడ్డీ రేట్లను మార్చకుండా కొనసాగించడం. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు పెంచలేదు. ఈ సందర్భంగానే రికరింగ్ ట్రాన్సాక్షన్ల ఇ-మ్యాండెట్ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కస్టమర్ల సౌలభ్యం కోసం డిజిటల్ ట్రాన్సాక్షన్ల సెక్యూరిటీ, భద్రతను ఆలోచించి రికరింగ్ ట్రాన్సాక్షన్లకు ఇ-మ్యాండెట్ ప్రాసెస్‌ను ఆగస్టు 2019లో తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ప్రస్తుతం అడిషనల్ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ఏఎఫ్ఏ లేకుండా రూ.15 వేల వరకు చేయొచ్చు. దానిని దాటితే ఓటీపీ అథెంటికేషన్ అవసరమయ్యేది. అందుకు ముందు జూన్ 2022లో దీనిని అప్డేట్ చేసింది ఆర్‌బీఐ. ప్రస్తుతం నెలకు ఇ-మ్యాండేట్స్ అనేవి 8.5 కోట్లుగా నమోదవుతున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. వాటి విలువ సుమారు రూ.2,800 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వ్యవస్థ అనేది స్థిరంగా ఉందని, మ్యూచువల్ ఫండ్స్ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియం, క్రెడిట్ కార్డు బిల్ పేమెంట్స్ లకు సంబంధించిన ట్రాన్సాక్షన్ల సైతం అనేది రూ. 15 వేలకుపైగా జరుగుతున్నట్లు ఆర్‌బీఐ గుర్తించింది. దీంతో ఈ లిమిట్‌ను పెంచాల్సిన అవసరం ఉందని గుర్తించి రూ.1 లక్షకు పెంచినట్లు గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు.

# టాటా కంపెనీ మరో ఝులక్..

టాటా మోటార్స్ మరో కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే కార్ల ధరలు పెంచుతున్నామని ప్రకటించిన టాటా కంపెనీ లారీలు, ట్రక్కుల వంటి కమర్షియల్ వాహనాల ధరలనూ పెంచనున్నట్లు తెలిపింది. వాణిజ్య వాహనాల ధరలు భారీగా పెరగనున్నాయి. జనవరి నుంచే కొత్త రేట్లు అమలులోకి వస్తాయి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి తమ కార్ల ధరలు పెంచుతున్నట్లు దాదాపు అన్ని కంపెనీలు ప్రకటించాయి. అందులో టాటా గ్రూప్ సంస్థ టాటా మోటార్స్ సైతం ఉంది. జనవరి నుంచి కార్ల ధరలను పెంచుతామని ప్రకటించింది. తాజాగా మరో కీలక ప్రకటన చేసింది. కార్ల ధరల పెంపుతో పాటు తమ సంస్థ నుంచి వస్తోన్న కమర్షియల్ వాహనాల ధరలను సైతం పెంచుతామని వెల్లడించింది. అంటే లారీలు, ట్రక్కుల వంటి వాణిజ్య వాహనాలూ మరింత ప్రియం కానున్నాయి. కార్లతో పాటే వాణిజ్య వాహనాల ధరల పెంపు సైతం వచ్చే ఏడాది జనవరి 1, 2024 నుంచి అమలులోకి వస్తాయని టాటా మోటార్స్ పేర్కొంది. మోడల్‌ను బట్టి పెంపు 3 శాతం వరకు ఉంటుందని తెలిపింది. అంటే ఒక్కసారిగా భారీగా ధరలు పెరగనున్నాయని చెప్పుకోవచ్చు. ఈ మేరకు డిసెంబర్ 10, 2023 రోజున వెల్లడించింది టాటా మోటార్స్. అలాగే ధరల పెరుగుదల గత తయారీ ఖర్చుల పెరుగుదలతో ఏర్పడిన నష్టాన్ని భర్తీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది కంపెనీ. ఈ ధరల పెంపు అనేది వాణిజ్య వాహనాల్లోని అన్ని మోడళ్లకు వర్తిస్తుందని వెల్లడించింది.

టాటా మోటార్స్ వివిధ మోడళ్ల ప్రయాణికుల వాహనాలను విక్రయిస్తోంది. అందులో హ్యాచ్‌బ్యాక్ టియాగో నుంచి ప్రీమియం ఎస్‌యూవీల వరకు ఉన్నాయి. వాటి ధర రూ. 5. 6 లక్షల నుంచి రూ. 25. 94 లక్షల వరకు ఉంది. అయితే, వచ్చే జనవరి నుంచి ఈ ధరలు మరింత పెరగనున్నా యి. ఇప్పటికే మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హోండా, ఆడీ, హ్యుందాయ్ ఇండియా కంపెనీలు కార్ల ధరల పెంపు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టాటా మోటార్స్ షేర్లు బీఎస్ఈలో డిసెంబర్ 8వ తేదీన 1 శాతం మేర పడిపోయి రూ.714. 65 వద్ద స్థిరపడ్డాయి.

# విపణి






# రిటైర్మెంట్ తర్వాత నెల నెలా ఆదాయం కావాలా?

సంపాదించే వయసులోనే పదవీ విరమణ గురించి ఆలోచించాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. ఇప్పటి నుంచి మంచి ప్రణాళిక తో పెట్టుబడి పెడితే రిటైర్మెంట్ తర్వాత నెల నెలా గ్యారెంటీ రిటర్న్ పొందవచ్చు. అందుకు ఏం చేయాలి? ఎలాంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. మన దేశ జనాభాలో ఎక్కువ శాతం యువత ఉన్నారు. కానీ ఒక ఇరవై, ముప్పై ఏళ్ల తర్వాత ఇప్పుడు యువతరంలో ఉన్న వారంతా రిటైర్‌మెంట్ వయసుకు చేరుకుంటారు. అప్పటి ఆర్థిక అవసరాలకు అనుగుణంగా వారంతా ఒక బలమైన రిటైర్‌మెంట్ ప్లాన్ తయారు చేసుకోవ డం చాలా అవసరం. నెల నెలా గ్యారెంటీ రిటర్న్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే ఆర్థిక భద్రతా ఉంటుంది. అయితే.. ఇప్పటి నుంచే పదవీ విరమణ గురించి ఆలోచించడం ఎందుకు అనే భావనలో చాలా మంది ఉంటారు. ఈ అవగా హన లేమి వెనుక రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. మన ముందు తరం వాళ్లు చాలా మంది పెన్షన్ వచ్చే ప్రభుత్వ ఉద్యోగం చేసి రిటైర్ కావడం, అలాగే ప్రస్తుతం మన జనాభాలో ఎక్కువమంది యువత ఉండటంగా చెప్పుకోవచ్చు. ప్రధానంగా రిటైర్‌మెంట్ ప్లాన్ విషయంలో రెండు అంశాలు బేరీజు వేసుకోవాలి. మనకు అవసరమైన రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి? ఆ మొత్తం సమకూరడానికి ఎలాంటి మదుపు చేయాలి? అనేది చాలా ముఖ్యం.



రిటైర్‌మెంట్ ఫండ్ అనే విషయంలో 4 శాతం మాత్రమే ఖర్చులకు తీసుకోవడం అనే సూత్రం చాలా ప్రాచుర్యం పొందింది. చాలా సరళమైన ఈ విధానం 90లలో విలియం బెంజెన్ అనే ఫైనాన్షియల్ ప్లానర్ ప్రతిపాదించారు. ఈ సూత్రం ప్రకారం రిటైర్‌మెంట్ తర్వాత ప్రతీ ఏడాది పోగు చేసుకున్న ఫండ్ నుంచీ 4 శాతం తమ ఖర్చులకు తీసుకోవాలి. బెంజెన్ ప్రకారం ఇలా చేయడం వల్ల రిటర్మెంట్ తర్వాత కనీసం 33 సంవత్సరాల పాటూ ఉండే అవసరాలకు మనం పోగు చేసుకున్న ఫండ్ సరిపోతుంది. ఈ సూత్రం ప్రకారం ప్రస్తుతం నెల అవసరాలకు రూ.25 వేలు ఖర్చు పెట్టుకుంటున్న కుటుంబం ఇరవై ఏళ్ల తర్వాత ఇదే రకమైన జీవన శైలిని కొనసాగించాలంటే రూ.2.40 కోట్లు కావాల్సి వస్తుంది. రిటైర్‌మెంట్ ఫండ్ మొత్తం ఎంత ఉండాలి అనే విషయం మీద స్పష్టత వచ్చాక, ఆ మొత్తం సమకూర్చుకోవడానికి ఎలాంటి మార్గా ల్లో ఎంత మదుపు చేయాలో అర్థం చేసుకోవాలి. నెల జీతం మీద ఆధారపడ్డ ఉద్యోగులు ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ పెన్షన్ స్కీం, మ్యూచువల్ ఫండ్స్ వంటివి పరిశీలిం చవచ్చు. రిటైర్మెంట్ ఫండ్ ఏర్పరచుకోవడానికి కాస్త రిస్క్ తీసుకునే ఉద్యోగులకు మ్యూచువల్ ఫండ్స్ సరైన మార్గంగా చెప్పుకోవచ్చు. ఈపీఎఫ్, ఎన్‌పీఎస్ లాంటి స్కీములతో పోలిస్తే కొంతం రిస్క్ ఉంటుంది. అయితే, దీర్ఘకాలం పాటు మదుపు చేస్తారు కాబట్టి రిస్క్ అంతగా ఏర్పడదు. 15 ఏళ్లు ఆ పైన మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ చేస్తే ఎలాంటి రిస్క్ ఇబ్బంది పెట్టదని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# 20 రూపాయలతో రూ.2 లక్షల ప్రమాద బీమా..

మీ బ్యాంక్ ఖాతాలో ఒక 20 రూపాయలు ఉంటే చాలు రూ. 2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చు. ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవించి మరణించినా లేదా వైకల్యం సంభవించినా ఆపద వేళల అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన పథకం తీసుకొచ్చింది. ఈ పథకంలో చేరడం ఎలా? బీమా ఎలా పొందాలి అనేది తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన ద్వారా సామాన్యులకు ప్రమాద బీమా సౌకర్యం అందుతోంది. పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేకా వైకల్యం పొందినా ఈ స్కీమ్ అండగా ఉంటుంది. దీని కాలపరిమితి ఒక ఏడాది ఉంటుంది. ప్రతి ఏటా పొడిగించుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసున్న వ్యక్తి ఈ స్కీమ్‌లో చేరొచ్చు. ఇందుకోసం ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ ఖాతా తప్పనిసరిగా ఉండాలి. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుంది. ఉమ్మడి ఖాతా విషయంలో పేర్లు ఉన్నవారందరూ ఈ పథకంలో చేరవచ్చు. ఎన్నారైలు కూడా ఈ పథకంలో చేరడానికి అర్హులు. కానీ క్లెయిమ్ చేయాల్సి వచ్చిన సమయంలో లబ్ధిదారుడికి/నామినీకి భారత కరెన్సీలో చెల్లింపు చేస్తారు.

ప్రీమియం ఎంత, ఎలా చెల్లించాలి?

ఈ పథకం ప్రీమియంను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఏడాదికి రూ. 12 నుంచి రూ.20కి పెంచింది. ఈ పేమెంట్లకు ఆటో డెబిట్ ఆప్షన్ అందుబాటులో ఉంది. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి బీమా పథకం అమలు అవుతుంది. ప్రతి ఏడాది జూన్ 1లోగా పాలసీని పునరుద్ధరించుకోవలసి ఉంటుంది. ఎవరైనా చందాదారుడు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాల ద్వారా ఈ పథకంలో చేరినట్లైతే, క్లెయిమ్ సమయంలో కేవలం ఒక బ్యాంకు ఖాతాకు మాత్రమే చెల్లిస్తారు.

# జాతీయం అంతర్జాతీయం

## ఎర్ర సముద్రంలో కార్గో నౌకపై హౌతీలు క్షిపణి దాడి..

గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని గత అక్టోబరు 8 నుంచి ఇజ్రాయేల్ సైన్యాలు భీకర దాడులు చేస్తున్నాయి. తమ దేశంలోకి చొరబడి మారణహోమా న్ని సృష్టించిన హమాస్ ముష్కరులపై ప్రతీకారంతో ఇజ్రాయేల్ యుద్ధం సాగిస్తోంది. అటు, హమాస్‌కు మద్దతుగా పలు ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు.. ఇజ్రాయేల్, దాని మిత్ర దేశాల కార్యాల యాలు, నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కార్గో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. తాజాగా, గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. నౌక కూడా దాడిలో దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు ధ్రువీకరించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. యెమెన్ నగరం ఏడెన్‌కు 90 కి.మీ దూరంలో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బార్బడోస్ జెండా ఉన్న ఈ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డాటా వెల్లడించింది. గాజాపై ఇజ్రాయేల్ దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు మద్దతుగా గత నవంబరు నుంచి కార్గో నౌకలపై హూతీ తిరుగుబాటుదారులు చేస్తున్న దాడుల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. గ్రీస్ యాజమాన్యానికి చెందిన 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక బార్బడోస్ జెండాతో వెళుతుండగా ఈ దాడి చోటుచేసుకుంది. దీంతో నౌకకు భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు యాజమాన్యం తెలిపింది.

## 2035 నాటికి జాబిల్లిపై అణు విద్యుత్ కేంద్రం..

అంతరిక్ష రంగంలో అగ్రదేశాల మధ్య పోటీ తీవ్రతరం అవుతోంది. అయితే, ఇది ఎటువంటి అనర్థాలకు దారితీ స్తుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఏకంగా అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రష్యా, చైనాలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పట్టాలెక్కినట్టు ప్రకటన చేశాయి. ఇదే నిజమైతే చంద్రుడిపై 2035 నాటికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సిద్ధమవుతుంది. గతేడాది రష్యా చేపట్టిన లూనా-25 మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. చంద్రునిపై అన్వేషణలో మరో కీలక ముంద డుగు పడింది. మనిషి శాశ్వత నివాస కలను వీలైనంత త్వరగా సాకారం చేయాలని రష్యా, చైనాలు భావిస్తున్నాయి. అందుకు అవసరమైన విద్యుత్ తయారీని సోలార్ ప్యానళ్లు తీర్చలేకపోవచ్చనే ఉద్దేశంతో ఏకంగా అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చాయి. అందుకోసం ఇప్పటికే సంయుక్త కార్యాచరణను ప్రారంభించాయి. ఈ నిర్మాణాన్ని 2033 నుంచి 2035లోపు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ఇప్పటికే మొదలైందని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ చీఫ్ యూరీ బోరిసోవ్ వెల్లడించారు. అయితే, ఇది అనుకు న్నంత సులువు కాబోదని యూరీ అంగీకరించారు. కాక పోతే, 'న్యూక్లియర్ స్పేస్ ఎనర్జీ రంగంలో రష్యాకు అపార నైపుణ్యం ఉంది.. ఈ ప్రాజెక్ట్‌కు ఇది బాగా ఉపయోగపడ నుంది... మేం తలపెట్టిన ప్రాజెక్టు చంద్రునిపై మనిషి శాశ్వత ఆవాసం దిశగా కీలక ముందడుగు కానుంది. అక్కడ మున్ముందు ఎదురయ్యే ఇంధన అవసరాలు, డిమాండ్లను తీర్చేందుకు సోలార్ ప్యానళ్లు సరిపోవు... అణు విద్యుతే ఇందుకు సమర్థమైన ప్రత్యామ్నాయం. కాబట్టి బాగా ఆలోచించిన మీదట ఈ ప్రాజెక్టును ప్రారంభించాం' అని ఆయన వివరించారు. కానీ, చంద్రునిపై అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు మాటల్లో చెప్పినంత సులువేమీ కాదు. ఇందుకోసం ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు యూరీ వెల్లడించారు. తొలి దశలో మానవ ప్రమేయం లేకుండా చంద్రునిపై అణు ప్లాంటు స్థాపన ప్రయత్నాలు పూర్తి ఆటోమేటెడ్ పద్ధతిలో సాగు తాయి. ఇందుకోసం ప్రధానంగా రోబోల రంగంలోకి దింపి.. వాటి సాయంతో పని నడిపిస్తారు. స్పేస్ టగ్‌బోట్ పేరిట అణు విద్యుత్‌తో నడిచే వ్యోమనౌకను అభివృద్ధి చేసే యోచనలో రష్యా ఉంది. ఇందులో భారీ అణు రియాక్టర్‌తో పాటు హై పవర్ టర్బైన్లు కూడా ఉంటాయి. విద్యుత్కేంద్రం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని చంద్రునిపైకి దాని ద్వారా పంపుతారు. నిర్మాణ క్రమంలో వెలువడే అంతరిక్ష వ్యర్థాలు తదితరాలను ఈ నౌక శుద్ధి చేస్తుంది. జాబిల్లిపై అణు విద్యుత్కేంద్రం నిర్మాణంలో ఇమిడి ఉన్న అనేక సాంకే తిక సమస్యలను అధిగమించడంలో రష్యా, చైనా తలమున కలయ్యాయి. కానీ, న్యూక్లియర్ పవర్ ప్లాంటును ఎప్పటిక ప్పుడు చల్లబరచడం అత్యంత కఠినమైన సవాళ్లతో కూడు కున్నది.

గతేడాది, చంద్రుడిపై అన్వేషణకు రష్యా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన లూనా 25 ప్రయోగం విఫలమై ంది. వ్యోమనౌక దక్షిణ ధ్రువాన్ని చేరే క్రమంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ ఎదురుదెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయినా, అణు కేంద్రం విషయంలో వెనక్కు తగ్గకూడదనే పట్టుదలగా ఉంది. చైనాతో కలిసి మానవసహిత జాబిల్లి యాత్ర, ఆ వెంటనే చంద్రునిపై శాశ్వత కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

## 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...

నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్-న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.

వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.

ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే




విషయంపై మాగ్డెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బెర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రందించి, అర్హులను గుర్తిస్తుంది.

కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.

# బోధన్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల అరెస్ట్

## పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన



**బోధన్, డిసెంబర్ 9 ( జనంసాక్షి ) :**

మాజీ సర్పంచులకు బిల్లులు అందించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాదుకు తరలి వెళ్తున్న మాజీ సర్పంచులను బోధన్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2019 – 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఎందుకు ఇచ్చేందుకు కార్యక్రమాలు చేపట్టారు. ఇవ్వాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం %ూ% ను %ు+% గా మార్చడానికి 2700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది కానీ కేవలం 1300 కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య, గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ప్రజలతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగింది. ప్రభుత్వం నుంచి నిధులు సరైన సమయంలో అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వలన సరైన సమయంలో బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారని అన్నారు.. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందగా 12,769 గ్రామపంచాయతీల సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతం.పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు హరితహారం అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా

నాటిన మొక్కలకు నీరు పోసే నాధుడు లేక మొక్కలు విలవిలలాడుతున్నాయి. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల ప్రధాన డిమాండ్లు తెలిపారు.

# అంబేద్కర్ జాతీయ పిలోసపి అవార్డు అందుకున్న పాత సత్యం

**జమ్మికుంట, డిసెంబర్ 9 (జనం సాక్షి):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాత సత్యం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలోసపి అవార్డును సోమవారం ఢిల్లీ లోని పంచశీల క్షేత్రంలో దళిత సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షుడు, మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్ పి. సుమనాక్షర్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు గ్రహీత పాత సత్యం సర్పంచ్ గా, సోషల్ వర్కర్ గా పనులు చేస్తూ, అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేసినందు కుగాను ఈ అవార్డు ఇవ్వడం జరిగిందని ఢిల్లీ లోని పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫిలోసపి అవార్డు గ్రహీత పాత సత్యం మాట్లాడు తూ తనకు అవార్డు ప్రధానం కోసం సహకరించిన జాతీయ సెలక్షన్ కమిటీ సభ్యులకు, రాష్ట్ర నాయకులు పసుల రామ్మూర్తికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు ప్రధానం సందర్భంగా ఢిల్లీకి వెళ్లిన వారిలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోలు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి మహేందర్, మహమ్మద్ సలీం, తీన్మార్ మల్లన్న టీం కమిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా, పాత శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ సమస్యలు పట్టించుకోండి.

## - మున్సిపల్ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు.

**ఆర్మూర్,డిసెంబర్ 9(జనం సాక్షి):**



మున్సిపల్ పరిధిలో అన్ని వార్డులలో కుక్కల బెడద,దోమల నివారణ,మున్సిపల్ సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కొద్దిరోజుల క్రితం వార్డులో కుక్కలు కరచి 11 మందికి ఆస్పత్రి పాలయ్యారన్నారు.రోడ్లు, డ్రైనేజీ పనులు,అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయన్నారు.అన్ని వార్డులకు సంబంధించిన మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ఏమైందని వారు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూల సుధాకర్, సుంకరి రవి, నాయకులు మీరా శ్రావణ్, దొండి శ్యామ్, షాహిద్, పృథ్వి క్రాంతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఊరికి వెళ్తే.. వచ్చేవరకు ఇల్లు గుల్ల..!

## -కమాన్ పూర్ లో వరుస చోరీలు





- తాళం వేసిన ఇండ్లే టార్గెట్
- భయాందోళనలో ప్రజలు
- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

**మంథని, (జనంసాక్షి) :** తాళం వేసి ఊరికి వెళ్తే.. వచ్చేవరకు ఇల్లు గుల్ల చేస్తున్నారు దొంగలు. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ గా చేసుకొని దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో బిల్లా రాజయ్య – సత్తమ్మ ఇంట్లో చోరీ జరగగా దొంగలు 11 తులాల బంగారం, 80 తులాల వెండి తో పాటు 28 వేల రూపాయల నగదును దొంగలు తస్కరించారు. పక్షం రోజులు గడవకముందే కమాన్ పూర్ మండల కేంద్రంలో అదే వీధిలో మళ్లీ చోరీ జరగడం చర్చనీయాంశంగా మారింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోస్టు ఆఫీస్ వీధిలో గల బిల్లా రాజయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పాడ్డారు. రాజయ్య దంపతులు నవంబర్ 27న హైదరాబాద్ లో ఉంటున్న తమ కుమారుడు ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి 9:30 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఇంటి ముందు గెట్ తీసి ఇంట్లోకి వెళ్ళగానే ఇంటి తలుపులకు గల తాళం.. పగల గొట్టబడి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగ ఇంట్లో బెడ్ రూమ్ తాళం పగలగొట్టి ఉండడంతో పాటు బీరువా పగలగొట్టి అందులోని బట్టలు బట్టలు బయట పడేసే ఉన్నాయి. బీరువాలో దాచుకున్న 11 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ, 30 వేల నగదు దొంగిలించుక పోయారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు గోదావరి ఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాద్ రావు, కమాన్ పూర్ ఎస్ ఐ కొట్టె ప్రసాద్ లు పోలీస్ సిబ్బంది తో ఇంట్లో ఇంటి పరిసరాలను పరిశీలించారు. అలాగే జాగిలాలను తీసుకువచ్చి పరిశీలించారు. ఫింగర్ ప్రింట్స్ తీసి పంపించారు. 15 రోజుల క్రితం అదే వీధిలో నివాసం ఉంటున్న సాగి అంజలి ఇంట్లో చోరీ జరగగా 10 తులాల బంగారంతో పాటు 10 లక్షల నగదు చోరీ అయిన విషయం తెలిసింది. ఒకే వాడలో పక్షం రోజుల వ్యవధిలో రెండు దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వరుస దొంగతనాల నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు గాని, 100కు గాని సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఏదేమైనా త్వరలోనే దొంగలను పట్టుకొని తీరుతామని సీఐ ప్రసాద్ రావు, ఎస్సై కొట్టే ప్రసాద్ లు ఈ సందర్భంగా తెలిపారు.

# కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

**మంథని, (జనంసాక్షి)**



హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు రాష్ట్రరిఫ్రీ కమిషన్ సభ్యులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ సిటోర్ యు కరాటే విద్యార్థులు కథ కుమితి సబ్ జూనియర్స్ క్యాండిడేట్ విభాగాల్లో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు. అట్టెం రాఘవ సుంకరి భరద్వాజ్ పి సూర్య ప్రియ కావేటి సంజయ్ బండారి మణికంఠ బెజ్జంకి అక్షయ కీర్తన్ బంగారు పతకాలు సాధించగా, జడగల మనశ్విని వెండి పతకాలు సాధించారు. పోగుల శివ శాకిత్ మారేడికొండ రిషి వి అద్వైతీ కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిని జపాన్ సితోర్ యు కరాటే జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మాడ సంపత్ బాబురావు, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, జడగల శివాని మెట్టు హాసిని కావేటి శివ గణేష్ లు అభినందించారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9 (జనం సాక్షి)**

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం క్రికెట్ లీగ్ నిర్వహించారు క్రికెట్ లీగ్ గెలుపొందిన వారికి గడ్డం ఇందు ప్రియ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గెలుపోటములు సహజం అన్నారు. క్రికెట్ లీగ్ లో మొదటి విన్నర్ గా గెలుపొందిన వారు వాటర్ సెకండ్ టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు. రన్నర్ ఆఫ్ గా శానిటేషన్ టీం కి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన విద్యాధికారికి సన్మానం

**చొప్పదండి ,డిసెంబర్ 9 (జనం సాక్షి) :**



మండల విద్యాధికారి కార్యాలయంలో ఇటీవల బదిలీ అయి నా మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్కి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేణు కుమార్ చొప్పదండి మండలానికి ఎంతో సేవ చేశారని, ఆయన హయాంలో పాఠశాలలో చాలావరకు మెరుగుపరచారని,విద్యార్థుల ఎన్రోల్మెంట్ , ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలకు మౌలిక వ్యవస్థలకు సంబంధించినటువంటి అనేక కార్యక్రమాలు చేశారని కొనియాడారు . కార్యక్రమంలో మండల ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఎం ఆర్ సి సిబ్బంది , సిఆర్పిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**నిజంసాగర్ డిసెంబర్ 9 (జనంసాక్షి)**



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మహమ్మద్ నగర్ మండల విద్యాశాఖ అధికారి అమర్ సింగ్ అన్నారు. ఆయన సోమవారం నాడు మండలంలోని గున్కుల్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనకి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థుల హాజరు పట్టిక రిజిస్టర్ లను పరిశీలించారు. పాఠశాలలో శుభ్రతను పాటించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని పట్టించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వంటగ్యాస్ సరఫరాపై ఇష్టారాజ్యం

## ఇండెన్ హెచ్ పీ......గ్యాస్ ఏజెన్సీల అత్యాశ

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, పిట్లం తదితర మండలాల్లో వంట గ్యాస్ సిలిండరు ధరపై అదనపు వసూళ్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం గృహావసరాల గ్యాస్ సిలిండరు ధర బహిరంగ మార్కెట్కు అనుగుణంగా మారుతోంది. ఒక్కో నెలలో పెరుగుతూ, మరో నెలలో తగ్గుతూ ఉండటం వల్ల వాస్తవ ధర వినియోగదారులకు స్పష్టంగా తెలిసే పరిస్థితి ఉండటం లేదు. ఇదే ఎక్కువనుకుంటే, సిలిండరు అసలు ధర కంటే ఇంటికి అందించే సమయంలో అదనంగా వసూలు చేస్తుండటం మరింత భారమవుతోంది. ఈ వసూళ్లు చిల్లరగా కనిపించినా, నెలనెలా ఇది లక్షల్లో సాగుతోంది. మండల కేంద్రానికి చెందిన ఓ విశ్రాంత ఉద్యోగి ఇటీవల గ్యాస్ సిలిండరు మీద అదనపు వసూళ్లపై డెలివరీ బాయ్ను నిలదీశాడు. వెంటనే ఆ వ్యక్తి సిలిండరు ఇవ్వడానికి నిరాకరించాడు. గట్టిగా మాట్లాడితే ఇంటి బయటే సిలిండరు వదిలేశాడు. చేసేదిలేక విశ్రాంత ఉద్యోగి పూర్తి మొత్తం ఇవ్వాల్సి వచ్చింది. అదేవిధంగా న్యూ కాలనీకి చెందిన ఓ గృహ వినియోగదారుడు ఇరవై రోజుల క్రితం గ్యాస్ తెప్పించుకున్నాడు. వాస్తవ సిలిండరు ధర కంటే అదనంగా రూ. 20 వసూలు చేశారు. సదరు గృహ వినియోగదారు ఇంటికి, గ్యాస్ గోదాముకు మధ్య దూరం కేవలం ఒక కిలోమీటరు లోపే. అయినా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

**ఎప్పటి నుంచో అక్రమ వసూళ్ల దందా**

ఇక్కడ గ్యాస్ సిలిండరు సరఫరా అక్రమ వసూళ్ల దందా ఎప్పటినుంచో సాగుతున్నా, అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఒక వైపు బిల్లులపై ఉన్న ధరకు అదనంగా చెల్లించవద్దని ఏజెన్సీ ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు ఇంటికి తీసుకొచ్చే ఏజెన్సీ సిబ్బంది మాత్రం రూ.20 నుంచి రూ. 30 వరకూ ప్రాంతాన్ని బట్టి వసూలు చేస్తున్నారు. నియోజకవర్గకేంద్రంలోనే గాకుండా మండలకేంద్రంలో సైతం సిలిండరుపై రూ.20 నుంచి 30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇంక గ్రామాల్లో అయితే 50 రూపాయలు ఆపైనే వసూళ్లు చేస్తున్నారు. చాలామంది గృహిణులు వాస్తవ మొత్తాన్ని గమనించకుండా అడిగినంతా ఇచ్చేస్తున్నారు.

**ఐదు కిలోమీటర్లు దాటితేనే**

గ్యాస్ సిలిండర్లకు అదనంగా వసూలు చేయవద్దని ఏజెన్సీలకు చెబుతున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సిలిండరు డెలివరీ పరిధి ఐదు కిలోమీటర్ల లోపు ఉంటే ఉచితమేనని, పైసా కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేదంటున్నారు. ఐదు నుంచి 30 కిలోమీటర్ల వరకైతే రూ.10 మాత్రమే అదనంగా వసూలు చేస్తారని తెలిపారు. ఏజెన్సీలు, సిబ్బంది వినియోగదారులను ఇబ్బంది పెట్టకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అధికారులు వివరించారు.

# నూతన అంబులెన్స్ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట,డిసెంబర్ 9 జనం సాక్షి**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ను మండల కాంగ్రెస్ నాయకులు టెంకాయలు కొట్టి ప్రారంభించారు.కామారెడ్డి,మెదక్ జిల్లాల సరిహద్దు మండలమైన నాగిరెడ్డిపేట్ మండలంకు 108 అంబులెన్స్ లేనందున మండల ప్రజలు రోగులు ఎన్నో అవస్థలు పడ్డారు.మండలంలో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగిన గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రులకు తరలించవలసిన అత్యవసర సమయంలో మండలంలో 108 వాహనం లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు.అత్యవసర సమయంలో ఎల్లారెడ్డి నుండి 108 వాహనం వచ్చేది.ఎల్లారెడ్డి సుమారు 20 కిలోమీటర్లు ఉండగా అక్కడి నుండి 108 వాహనం వచ్చేసరికి జాప్యం జరగడంతో రోగులు ఎన్నో తీవ్ర అవస్థలు పడేవారు.నాగిరెడ్డిపేట మండలానికి 108 వాహనాన్ని మంజూరు చేయాలని పలు మాలరు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.దీనితో మండల కేంద్రానికి ప్రభుత్వం 108 వాహనని మంజూరు చేశారు.108 వాహనం మంజూరుకు కృషి చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మండల కాంగ్రెస్ నాయకులు మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ అంబులెన్స్ సౌకర్యంతో మండల ప్రజల కష్టాలు తీరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,ఉపాధ్యక్షులు దివిటి కృష్ణయ్య, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పర్వంత్ రావు,షాహిద్ పాష,జీవరత్నం ,గోపాల్,ఫారుక్,ప్రభు గౌడ్,సురేందర్ గౌడ్,ఇమామ్,తదితరులు పాల్గొన్నారు

# కోర్టు తీర్పును అమలుపరచండి

**హుజురాబాద్, డిసెంబర్ 9 (జనం సాక్షి ):**

హుజురాబాద్ లోని గాంధీ నగర్ లో నడుస్తున్న విశ్వ ప్రగతి పాఠశాల యజమాన్యం తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని హుజురాబాద్ శ వెంకట సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు పులి అరవింద్ రెడ్డి ఆరోపించారు. సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2010లో ఏడుగురు సభ్యులం వెంకట సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసుకొని గ్రీన్ సెడ్జ్ పాఠశాలను ప్రారంభించామని అన్నారు. అప్పటి పాఠశాలకు ప్రిన్సిపాల్ గా కూడా వ్యవహరించానని అన్నారు. అనంతరం కరోనా సమయం వరకు పాఠశాల నడిపించామని అన్నారు. కరుణ సమయంలో రాష్ట్రమంతా లాక్ డౌన్ ఉండడంతో పాఠశాలను రెన్యువల్ చేయలేకపోయాం. అయినప్పటికీ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు రెన్యువల్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. పోరెడ్డి శాంతన్ రెడ్డి, విశ్వప్రగతి




ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడైన సంజీవరెడ్డి, అప్పటి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఒక పథకం ప్రకారం ఫేక్ ఆధారాలు సృష్టించి అప్పటివరకు నడుస్తున్న గ్రీన్ సెర్చ్ పాఠశాల పేరును మార్చి విశ్వక్ ప్రగతి పాఠశాలగా మార్చారని అన్నారు. దీనిపై కోర్టును ఆశ్రయించగా కోర్టు అన్ని ఆధారాలను సేకరించి వెంటనే

**విశ్వ ప్రగతి పాఠశాల యాజమాన్యం, గత ఎంఈఓ ఇబ్బందులకు గురి చేశారు**

**ఉన్నతాధికారులు వెంటనే సమస్య పరిష్కరించేలా చేయండి**

పాఠశాలను మూసివేయాలని తీర్పునిచ్చిందని అన్నారు. తీర్పువచ్చి 50 రోజులు గడిచినప్పటికీ ఇప్పటివరకు పాఠశాలను మూసి వేయకపోవడంతో పరమార్శ్ల అధికారులను విజ్ఞప్తి చేశమని అన్నారు. ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి మమ్మల్ని ఇబ్బందికి గురిచేసిన పోరెడ్డి శాంతన్ రెడ్డి, విశ్వప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడైన సంజీవరెడ్డి పై కేసు నమోదు చేశామన్నారు. వెంటనే పాఠశాలను మూసివేయాలని అధికారులను కలవగా మరో 48 గంటల సమయం కోరారనిఅన్నారు. వెంటనే అధికారులు స్పందించి విశ్వ ప్రగతి పాఠశాల మూసివేయించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పోతరాజు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ స్థల ఆక్రమణపై చర్యలేవి

**మక్తల్, డిసెంబర్ 09 (జనంసాక్షి)**



నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో రోజురోజుకు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ సంబంధిత మార్కెట్ యార్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకో వడంలేదని, దీంతో ఆక్రమణదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహారం కొనసాగుతుందని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి ఆరోపించారు. మక్తల్ మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలో వ్యాపారులకు నామమాత్రపు రేటుతో ఒక్కొక్కరికి 400 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఓ వ్యాపారి 400 గజాల స్థలానికి బదులుగా ముందు వైపు దాదాపు 12 ఫీట్ల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో కేటాయించిన దుకాణ సముదాయాలలో వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇతర వ్యాపారాలను కొనసాగిస్తున్నారని, దీంతో రైతులు తమ పంటలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు.

# విద్యార్థులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**జిల్లా మానసిక వైద్యాధికారి డా, జి,రమణ**

**గాంధారి డిసెంబర్ 9 (జనం సాక్షి)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గాంధారి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ గంగారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్యాధికారి డా, జి.రమణ, జిల్లా సోషల్ వర్కర్ డా. వి.రాహుల్ కుమార్, రావడం జరిగిందని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మానసిక వైద్యాధికారి డా, జి.రమణ మాట్లాడుతూ విద్యార్థులకు టీనేజీలో వచ్చే ఇబ్బందులను తెలియపరుస్తూ ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్, చైల్డ్ అండ్ హెల్త్ ఫ్యామిలీ



వెల్ఫేర్ శాఖల సమన్వయంతో ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ,మానసిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా యువత అందులోనూ ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులు పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని ఫెయిల్ అవుతున్నామని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కారణాలను వివరిస్తూ టీనేజీ వయస్సులో విద్యార్థులు ఆకర్షణ లోనవడం మత్తుకు బానిసవ్వడం మొబైల్ వినియోగానికి బానిసవ్వడం అవరోధాలుగా తేలిందన్నారు. పరీక్షా కాలంలో ఇటువంటి అవరోధాలను అధిగమించడానికి విద్యార్థులు పక్కా ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఈ వయసులో కేవలం చదువుకు మాత్రమే అవకాశం ఇవ్వాలని తెలిపారు. అలాగే మంచి చదువుతో బయటకు వెళ్ళినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానసిక సమస్యలకు గాను ఉచిత టోల్ ఫ్రీ 14416ను ఏర్పాటు చేశారని వాటిని వినియోగించుకొని, తమ సమస్యలకు కౌన్సిలింగ్ సదుపాయం సైతం తీసుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు కుటుంబంలో ఏర్పడుతున్న సమస్యలు చదువుకు ఆటంకంగా మారినప్పటికీ ఆ సమస్యలను తీర్చలేని స్థితిలో విద్యార్థులు ఉంటారని కావునా ఆ సమస్యలకు పరిష్కారం ఆసుపత్రుల్లోనే ఉన్నాయని తెలిపారు. విద్యార్థులతో కాసేపు చర్చించి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ డా, వి.రాహుల్ కుమార్, అధ్యాపకులు శ్రీధర్, విజయ్ కుమార్, రాజ్ కుమార్, వెంకటస్వామి, లక్ష్మణ్, రమేష్, సరిత, స్వప్న, రాజగోపాల్, ఆశా కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా

**మక్తల్ డిసెంబర్ 09 (జనంసాక్షి)**

చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని నారాయణపేట జిల్లా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు సీఎం కప్పు ఛాంపియన్షిప్ పోటీలను మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలలకు, కళాశాలలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నారాయణపేట జిల్లా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల్లా హజరారయ్యారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. అనంతరం ట్రైన్ కలెక్టర్ మాట్లాడుతూ బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసము శారీరక దృఢత్వం సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. సమాజంలో గౌరవం ఉంటుంది. స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి మక్తల్ కీర్తి ప్రతిష్టను పంచాలని అన్నారు. క్రీడలకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, ఎంఈఓ అనిల్ గౌడ్, జిల్లా సైకలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఎస్సై టు సేకరయ్య, ఏఎస్ఐ ఆచారి, వార్డ్ ఆఫీసర్స్ విష్ణు, శంకరయ్య, బసవరాజ్, పిడిలు విష్ణువర్ధన్ రెడ్డి, పరంజ్యోతి, ఈశ్వర్, నరేష్ , ఎం. రాజేశ్వరి, బి .రూప, బి .దీప, బి .జగదీష్, వెంకటేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల సహకారంతోనే పోలీస్ శాఖ సమర్ధవంతంగా పనిచేస్తుంది

**శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సహకారం, విశ్వాసం ద్వారానే పోలీసు శాఖ సమర్థంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖను దగ్గర చేయడం, వారి సమస్యలను నేరుగా వినడం, పోలీసుల కృషిని ప్రజలకు చూపించడమే మా ఉద్దేశ్యమని ప్రజలకు తెలుపుతూ శాంతి భద్రతలకు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా పోలీసు శాఖలో వినియోగంలో ఉన్న ఆధునిక ఆయుధాలు, ఎక్స్ప్లోసివ్ డిటెక్టివ్ పరికరాలు, కమ్యూనికేషన్ డివైజ్‌లు, క్లూస్ టీం పరికరాలు, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రదర్శన, పోలీసు శునక దళం (డాగ్





స్క్వాడ్) ప్రదర్శన, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, నేర అన్వేషణలో ఉపయోగించే ఆధునిక పరికరాలు వంటి అంశాలు కార్యక్రమంలో ప్రదర్శించబడ్డాయి.విద్యార్థులు పోలీస్ శాఖకు సంబంధించిన వివరణలను ఆసక్తిగా చూసి, అనేక ప్రశ్నలు అడిగి మరింత సమాచారాన్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి డి.ఎస్పి రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ డి.ఎస్పి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ అహ్మద్, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**శామీర్ పేట్ (జనంసాక్షి)**




తుంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షామీర్ పే ట్, ఎంసీ పల్లి మండలాల మండల స్థాయి బయాలజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వ హించారు .ఈ పరీక్షలో రెండు మండలాల నుంచి వివిధ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.షామీర్పేట్ మండలం మొదటి స్థానం ఇంగ్లీష్ మీడియంలో ఏ జోష్ణవి జడ్పిహెచ్ఎస్ దేవర యంజల్ రెండవ స్థానం,ఇంగ్లీష్ మీడియం లో ఏ ప్రవల్లిక జడ్పీహెచ్ఎస్ తూముకుంట తెలుగు మీడియం విభాగంలో, మొదటి స్థానం ఏం హారిక జడ్పీహెచ్ఎస్ పొన్నాలు రెండవ స్థానం అనుష్క, జడ్పిహెచ్ఎస్ తూముకుంట విద్యార్థు లు సాధించారు.ఎంసీ పల్లి మండలంలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానం కె అర్చన జడ్.పి.హెచ్.ఎస్ కొల్తూరు రెండవ స్థానం సానియా జడ్.పి.హెచ్.ఎస్ కొల్తూరు తెలుగు మీడియం విభాగంలో సత్య శ్రీ జడ్పిహెచ్ఎస్ కొల్తూరురెండవ స్థానం సోనీ జడ్పిహెచ్ఎస్ కొల్తూరు పాఠశాల విద్యార్థులు సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అన్న పూర్ణ ,బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ నాయక్, మండల కన్వీనర్ వనజ ,వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ నగర్ పార్కు స్థలాన్ని పరిరక్షించండి

## ‘ప్రజావాణి’ లో ‘జనంకోసం’ సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

**రిలింగంపల్లి, డిసెంబర్ 09 (జనంసాక్షి) :**




శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమార్కుల నుండి కాపాడాలని ‘జనంకోసం’ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ‘ప్రజావాణి’ కార్యక్రమానికి హాజరై అంజయ్య నగర్ పరిధిలోని 1.5 ఎకరం స్థలంలో వెలసిన పార్కు స్థలాన్ని అక్రమ కబ్జారాయుళ్ల నుండి పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అంజయ్య నగర్ పరిధి సర్వేనెంబర్ 134, 135, 136 లోని జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని తక్షణమే పరిరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. అంజయ్య నగర్ పరిధి సర్వేనెంబర్ 134, 135, 136 లోని ప్రభుత్వ భూమిలో పార్కు ఉందని, అయితే దీనిపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు దొంగ పట్టాలని సృష్టించి సదరు భూమిని ప్లాట్లుగా మలిచి ఇష్టానుసారంగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని కసిరెడ్డి ఆరోపించారు. కసిరెడ్డి తెలిపారు. పార్కు స్థలాన్ని ప్రైవేటు స్థలంగా పేర్కొంటూ కోర్టుకెక్కిన వ్యక్తి కొడుకు బిల్డర్ కావడంతో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో అంట కాగుతూ లక్షల రూపాయల ముడుపులను చెల్లించి దొడ్డిదారిలో అనుమతులను తెచ్చుకొని ఇల్లను నిర్మిస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని, ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే ప్రైవేట్ వ్యక్తుల కొమ్ముగాస్తు కంచె చేనును మేసిన చందాన్ని తలపిస్తూ శేరిలింగంపల్లి లో కబ్జాల పర్వానికి తమ వంతు చేయూతను అందించడం క్షమార్హం కాదన్నారు. ఇప్పటికైనా గ్రేటర్ అధికారులు పార్కు స్థలాన్ని పరిరక్షించి తక్షణం దానిని ప్రభుత్వ పార్కుగా అభివృద్ధి చేయాలని, పూర్తిస్థాయి హద్దులను నిర్ణయించి అక్రమాలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు చేసినందుకైనా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని, పార్కు స్థలాన్ని పరిరక్షించని పరిస్థితులలో అధికారులపై చర్యలకోసం మరో ఉద్యమాన్ని కొనసాగించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనం కోసం సంస్థ ప్రతినిధులు, అంజయ్య నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావద్దు.

**ఆర్మూర్, డిసెంబర్ 9 ( జనం సాక్షి):**




దేశ యువత కుటుంబ బాధ్యతతో పాటు, సమాజంపై కూడా శ్రద్ధ వహించాలని,గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని ఆర్ఎస్ఎస్ సేవా ప్రముఖ్ శ్రీధర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నశాముక్త భారత్ పై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకునే వయసులో మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును అంధకారంగా మార్చుకోవద్దని చెప్పారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ ఎస్సై గోవిందు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, ఉపాధ్యక్షులు రెబ్బ ఆనంద్, సహా కార్యదర్శి దాత్రిక రమేష్, జిల్లా ప్రచార ప్రముఖ్ బోచ్ కర్ నిఖిల్,ఆర్మూర్ విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు గంగా చరణ్,కార్యదర్శి కొంగి రవి, నగర బజరంగ్ దళ్ సంయోజక్ కత్తి శీను,బిజెపి పట్టణ అధ్యక్షుడు ఉదయ్, నాయకులు మందుల బాలు, ఆకాష్, ప్రణవ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విదేశీ విద్య నిధి పథకానికి నిధులు విడుదల చేయాలి.....

**- సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన బీసీ నేత లింగంగౌడ్...**

**మిర్యాలగూడ, డిసెంబర్ 9 (జనం సాక్షి )**



వెనుకబడిన కులాల విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్దేశించి ప్రవేశపెట్టిన మహత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకానికి నిధులు విడుదల చేయకపోవడంతో విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకం అమలవుతుందన్న ఆశతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ విదేశాల్లో తమ పిల్లలను వివిధ కోర్సుల్లో విదేశీ విద్యాలయాల్లో చేర్పించారని రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని, బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని లింగంగౌడ్ ధ్వజమెత్తారు.బీసీ సంక్షేమ శాఖ నిర్లక్ష్య ధోరణితో విదేశాలకు వెళ్లిన విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని సీఎం వెంటనే జోక్యం చేసుకొని నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు...

# అంగన్వాడి పోషణ ట్రాకర్ ఆన్లైన్ డేటా ఎంట్రీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## అదనపు కలెక్టర్ కు మెమోరాండం అందజేత

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 9 (జనం సాక్షి):**



అంగన్వాడీ వర్కర్లు పోషణ్ ట్రాకర్ లో ఆన్లైన్ డేటా ఎంట్రీ పెండింగ్ బిల్లును చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జాయింట్ కలెక్టర్ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి,కోశాధికారి బస్వరాజు ,నర్సమ్మ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు గత 3,4 సంవత్సరాలుగా కేంద్ర యాప్ పోషణ్ ట్రాకర్, ఎన్ఎస్ టీయస్ లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ ఎంట్రిలో ప్రతి నెల చేస్తారని అన్నారు. గర్భిణీ ,బాలింత, 6 నెలల నుండి 6 సంవత్సరాల వరకు ఉండే పిల్లల వివరాలు ఆన్ లైన్ ద్వారా ఎంట్రీ చేస్తారు .పోషణ్ ట్రాకర్ ద్వారా అన్ని రకాల సేవలు,అందరి బరువులు వివరాలు అదనంగా ఎంట్రీ చేస్తారు.గర్భిణీ ఎంట్రీ అయినా నుండి పుట్టిన పిల్లల బరువులు ,సేవలు ఆన్లైన్ చేస్తారు.ప్రతినెలా శ్రీమంతాలు,పుట్టిన రోజు లు, ఏ నెల కు ఆనెల కార్యక్రమాలు చేస్తే నెలకు రూ. 500 /- ఇస్తామని ప్రభుత్వమే చెప్పింది.రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఈవెంట్ బిల్లులు ప్రభుత్వం చెల్లించలేదు.టీచర్లు స్వతంగా ఖర్చులు భరిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఈవెంట్ బిల్లులు మరియు పోషణ్ ట్రాకర్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా కేతావత్ హన్మ నాయక్

**చందంపేట జనం సాక్షి డిసెంబర్ 7**



యువజన కాంగ్రెస్ ఫలితాలలో చందంపేట మండలం యాపలపాయ తండా రేకులగడ్డ గ్రామానికి చెందిన కేతావత్ హన్మ నాయక్...చందంపేట యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నియమించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే తన ఎన్నికకు సహకరించిన నా రాజకీయ గురువులైన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు ,చిత్రియల PACS చైర్మన్ జాలే నరసింహ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.. నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మరియు యూత్ కు ప్రత్యేక రుణ పడి ఉంటానని అయన తెలిపారు నాకిచ్చిన బాధ్యతను నా సహాయశక్తుల కృషి చేస్తానని మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంలో ముందుంటానని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం చాలా అద్భుతంగా పనులు చేస్తున్న సందర్భంగా ఎన్నెన్నో ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో చేరే విధంగా చూస్తానని అలాగే మండల స్థాయిలో మరియు నియోజకవర్గ స్థాయిలో బలోపేతానికి కృషి చేస్తానని అయన. ఒక ప్రకటనలో తెలిపారు

# తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ

## సెక్రటేరియేట్ ఎదుట ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

### ఆకట్టుకున్న సంక్షేమ పథకాల డ్రోన్ విజువల్స్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన డ్రోన్ విజువల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.

- హైదరాబాద్, డిసెంబర్ 9 (జనంసాక్షి) :



















రాష్ట్ర ప్రభుత్వ వివిధ పథకాలు, సాధించిన ప్రగతిపై డ్రోన్ విజువల్స్



## నీతా ముఖేశ్ అంబానీకి..
## సీఎన్బీసీ-టీవీ18 అవార్డు




**ముంబై, డిసెంబర్9 (జనంసాక్షి) :** రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ నీతా ముఖేశ్ అంబానీకి.. సీఎన్బీసీ-టీవీ18 అవార్డు దక్కింది. ఇండియా బిజినెస్ లీడర్ అవార్డులను శనివారం ముంబైలో అందజేశారు. ఔట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ టు బ్రాండ్ ఇండియా అవార్డును నీతా అంబానీ గెలుచుకున్నారు. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీ సంస్థ తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది.నీతా అంబానీ ఓ విజినరీ వ్యక్తి అని, ఆమె దాతృత్వానికి ప్రతీక అని, కళాపోషకురాలు అని, లక్షలాది మందికి ఆమె దిక్సూచి లాంటి వ్యక్తి అని రిలయన్స్ సంస్థ తన ట్వీట్‌లో తెలిపింది. అన్ని అంశాల్లోనూ ఆమెకు నాయకత్వ లక్షణాలు ఉన్నట్లు చెప్పింది. అనేక పాత్రలను ఆమె ఈజీగా పోషించగలదని వెల్లడించింది. అణగారిన వర్గాలకు విద్యను అందించడం.. సామాజిక స్పృహ కలిగి ఉన్న వ్యక్తి అని రిలయన్స్ సంస్థ పేర్కొన్నది. భారతీయ కళలు, సంస్కృతికి ఆమె అనేక సేవలు చేశారు. నీతా ముఖేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ద్వారా ఆమె కళలకు ఓ ఫ్లాట్‌ఫాం క్రియేట్ చేసినట్లు అవార్డుల బృందం పేర్కొన్నది.

## నోయిడా విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్



**న్యూఢిల్లీ, డిసెంబర్9 (జనంసాక్షి) :** నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. సోమవారం మధ్యాహ్నం 1.31 గంటల సమయంలో ఎయిర్‌పోర్ట్‌లోని రన్‌వేపై విమానాన్ని ల్యాండ్ చేసిన చరిత్ర సృష్టించింది. ఢిల్లీ నుంచి తొలి వాణిజ్య విమానం కేవలం పది నిమషాల్లోనే నోయిడా ఎయిర్‌పోర్ట్‌లోని ఫ్లయింగ్ జోన్‌కు చేరుకున్నది. ఒకటిన్నర గంటల పాటు విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సక్సెస్‌ఫుల్‌గా ఫ్లైట్ ల్యాండింగ్‌తో రెండున్నర దశాబ్దాల ప్రయత్నాల తర్వాత విమానాశ్రయ చరిత్రలో మరో విజయం నమోదైంది. ఈ సందర్భంగా విమానానికి వాటర్ కెనన్‌లతో సెల్యూట్ చేశారు. ఇండిగోకు చెందిన ఏ320 విమానం రన్‌వేపై విజయవంతంగా ల్యాండ్ అయిన సందర్భంలో ప్రభుత్వ సీనియర్ అధికారులతో పాటు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి సైతం ఉన్నారు. నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వే ట్రయల్‌కు డీజీసీఏ డిసెంబర్ 15 వరకు డెడ్‌లైన్ విధించింది. అంతకు ముందు ట్రయల్ రన్‌కు నవంబర్ 30న నిర్ణయించగా.. డీజీసీఏ తనిఖీల నేపథ్యంలో గడువును పొడిగించారు. విమానాశ్రయంలో క్యాట్-1, క్యాట్-3 డివైజెస్‌ను అమర్చారు. దాంతో పొగమంచులో విమానం ఎత్తు, విజిబులిటీ గురించిన సమాచారాన్ని అందిస్తాయి. ఎయిర్‌పోర్ట్‌లో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ సైతం ఇన్‌స్టాల్ చేశారు. విమానం బీచ్ కింగ్ ఎయిర్ 360 ఈఆర్ ద్వారా అక్టోబర్ 10 నుంచి 14 వరకు పరీక్షించారు. దట్టమైన పొగమంచు, చీకట్లో కూడా విమానాలను ల్యాండ్ సులభంగా చేసేందుకు వీలుంటుంది. విమానాశ్రయంలో 3900 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడెల్పుతో తొలి రన్‌వే పూర్తయ్యింది. రన్‌వేపై మార్కింగ్, లైటింగ్ పనులు పూర్తయ్యాయి. నోయిడా విమానాశ్రయం తొలి దశలో 1,334 హెక్టార్లలో నిర్మిస్తున్నారు. సంవత్సరానికి 1.2కోట్ల మంది ఇక్కడి నుంచి రాకపోకలు సాగించేందుకు అవకాశం ఉంటుంది. అయితే, ఈ విమానాశ్రయాన్ని నాలుగు దశల్లో విస్తరిస్తారు. 2050 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 7కోట్ల మంది సేవలు అందిస్తుంది. త్వరలోనే ఈ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 6వ తేదీ తర్వాత విమాన సర్వీస్‌ల బుకింగ్స్ మొదలవనున్నాయి. ఏప్రిల్ 17 నాటికి ఎయిర్‌పోర్ట్ నుంచి వాణిజ్య విమానాలు ప్రారంభమవుతాయి.

## 60ఏండ్ల కళను సాకారం చేసిన దేవత సోనియా గాంధీ

- ఆమె రుణం తీర్చడానికి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఘనంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 09 (జనంసాక్షి) :** 60 ఏళ్ల కల నెరవేర్చిన అభివృద్ధి ప్రదాత సోనియా గాంధీ అని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తెలంగాణ చౌక్ లో భారీ కేక్ ను కోసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం తెలంగాణ ప్రజలకు ఒక పండుగ అని అన్నారు. డిసెంబర్ 9, 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఉక్కు సంకల్పంతో సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని అన్నారు. తెలంగాణ ప్రజలు కృతజ్ఞత భావంతో ఉంటారని గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల తీర్పుతో నిరూపించారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలదని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు తెలంగాణ కల సహకారం చేసిన సోనియా గాంధీ జన్మదినాన్ని ఒక పండగలా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ ప్రజల పాలిట ఆమె దేవత అని కొనియాడారు.ఆమె జన్మదినం సందర్భంగా నగరంలో చాలా ప్రాంతాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ నియోజక వర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,సెల్స్ అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్,ఆకారపు భాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు బుచ్చి రెడ్డి, గంట కల్యాణి, ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య,నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెతుకు కాంతయ్య,షబానా మహమ్మద్, ముల్కల కవిత,జ్యోతి రెడ్డి, ఊరడి లత,రజితా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## సిద్దారెడ్డి.. మీకు ఇది తగునా?

- తెలంగాణ తల్లి విగ్రహంపై దిగజారి మాట్లాడడం సరికాదు
- నందిని సిద్ధారెడ్డి గారు మీ ఆరోపణలు విరమించుకోవాలి
- దేవతలు, ప్రజలకు ప్రతిరూపం తెలంగాణ తల్లి విగ్రహం
- తెలంగాణ తల్లి విగ్రహం ప్రజలను ఆశీర్వధిస్తున్నట్లుగా గొప్పగా ఉంది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ తల్లి విగ్రహంపై ప్రముఖ రచయిత, కవి, అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తి నందిని సిద్ధారెడ్డి దిగజారి మాట్లాడడం ఆయన స్థాయికి తగదని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. సోమవారం సచివాలయం ఇండియా సెంటర్ లో విలేకరులతో చిన్నారెడ్డి మాట్లాడారు. తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్ధాంతం చేయడం నందిని సిద్ధారెడ్డికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని, ఆరోపణలను సిద్ధారెడ్డీ వెంటనే ఉపసంహరించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. దేవతలు, ప్రజలకు ప్రతిరూపం తెలంగాణ తల్లి విగ్రహం అని, అంత గొప్ప విగ్రహాన్ని విపక్షాలు వంకలు తీయడం శోచనీయమని చిన్నారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ దేవతా విగ్రహాన్ని గమనించినా భుజం కింది నుంచి చేతితో ఆశీర్వదిస్తున్నట్టుగానే ఉంటాయని, తెలంగాణ తల్లి విగ్రహం కూడా అలాగే ఉందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. అందుకు దేవతా విగ్రహాల చిత్రాలను ఆయన ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాలలో ప్రతిష్టించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజ మోహన్ కూడా పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370